నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
సోమవారం | మార్చి 11, 2024 | www.navatelangana.com

మహిళా కార్మిక హక్కులను కాలరాస్తున్న బీజేపీ

కేంద్రంలో మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి

ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి రత్నమాల

నవతెలంగాణ-వరంగల్

మహిళా కార్మిక హక్కులను కాల రాస్తున్న మనువాద బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల అన్నారు. ఉర్సు గుట్ట సమీపంలోని రామ సురేందర్ భవన్‌లో ఆదివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళా హక్కుల సాధనకు ఒక దిక్సూచిగా నిలిచిందన్నారు. పరిశ్రమలలో కుట్టుమిషన్



కార్మికులుగా పని చేస్తున్న వారికి సమాన పనికి సమాన వేతనాలు, ఓటు హక్కు కావాలని మహిళలు 1857లో పోరాటం చేశారని, ఆ పోరాటంలో 146మంది యువతులు ప్రాణాలు కోల్పోయారని, వారి ప్రాణత్యాగాలే మహిళా హక్కులను సాధించి పెట్టాయన్నారు. అయితే బీజేపీ ప్రభుత్వం మహిళా హక్కులను కాలరాస్తూ, రాజ్యాంగంలో పొందుపర్చిన మహిళా సమాన హక్కులను అణచివేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగానే మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లును నియోజకవర్గాల పునర్విభజన పేరిట వాయిదా వేస్తుంద న్నారు. మహిళలకు సామాజికంగా కనీస భద్రత కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి సీఐటీయూ నాయకురాలు కాసు మాధవి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సింగారపు బాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు బీ. సంగీత, ఏ వాణి, తదితరులు పాల్గొన్నారు.

మానుకోటలో మారుతున్న సమీకరణలు..

కాంగ్రెస్‌లోకి వలసల జోరు..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో రాజకీయ సమీకరణలు అత్యంత వేగంగా మారుతున్నాయి. పార్లమెంటు ఎన్నికలకు నోటిఫికేషన్ త్వరలోనే రానుందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతుండడంతో ఉద్యమ పార్టీ బిఆర్ఎస్ కుదేలవుతుంది. తాజాగా డోర్నకల్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి తన అనుచరులతో సమావేశం ఏర్పాటు చేసి త్వరలోనే కాంగ్రెస్‌లో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ వ్యవహారం వెనుక రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేత ఆర్ఎస్ వున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. మహబూబాబాద్ నియోజకవర్గానికి చెందిన వెన్నంపల్లి శ్రీకాంత్‌రెడ్డి సైతం పావులు కదిపి బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరడానికి రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది. ఏదేమైనా ఒకట్రెండు రోజుల్లో ఈ నేతలంతా 'నూకల' ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరనున్నారు. బిఆర్ఎస్ సీనియర్ నేతలు డిఎస్ రెడ్యానాయక్, సత్యవతి రాథోడ్‌ల అనుచరులే కాంగ్రెస్‌లో చేరుతుండడం గమనార్హం.

పార్లమెంటు ఎన్నికలకు నోటిఫికేషన్ త్వరలోనే రానుందన్న ప్రచారం నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ సమీకరణలు అత్యంత వేగంగా మారుతున్నాయి. ఈ క్రమంలోనే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం (ఎస్టీ)లో తాజాగా బిఆర్ఎస్ కీలక నేతలు కాంగ్రెస్‌లో చేరడానికి నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి తన సన్నిహితులు, శ్రేయోభిలాషులతో ఒక సమావేశాన్ని నిర్వహించారు. శనివారం మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెంలోని ఒక మామిడి తోటలో నిర్వహించిన సమావేశానికి డోర్నకల్ నియోజకవర్గంలోని 'రెడ్డి' సామాజిక వర్గానికి చెందిన బిఆర్ఎస్ నేతలంతా హాజరయ్యారు.

'వేం'కు ప్రతిష్టాత్మకం

రాష్ట్ర ప్రభుత్వ సలహదారు వేం నరేందర్‌రెడ్డికి మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవడం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. ఈ క్రమంలోనే తెర వెనుక ప్రతిపక్షాలను బలహీనపరిచి కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి పావులు కదిపారు. మహబూబాబాద్ నియోజకవర్గానికి చెందిన వేం నరేందర్‌రెడ్డి ఇక్కడి నుండి ఒక పర్యాయం ఎమ్మెల్యేగా గెలుపొందారు. మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గంలో ఆయనకు రాజకీయ నేతలందరితో పరిచయాలున్నాయి. ఈ పరిచయాలతో కాంగ్రెస్‌ను బలోపేతం చేసి పార్లమెంటు ఎన్నికల నాటికి కాంగ్రెస్ హవా సృష్టించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే డోర్నకల్ నియోజకవర్గంలో పలువురు బిఆర్ఎస్‌కు చెందిన కీలక నేతలు త్వరలోనే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు.

తెర వెనుక ఆర్ఎస్..

పార్లమెంటు ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడానికి అత్యంత వేగంగా పావులు కదుపుతున్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానవర్గం ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో ఆపరేషన్ ఆకర్ష్‌ను నిర్వహిస్తుంది. ఈ క్రమంలోనే మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని డోర్నకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్‌లోని కీలక నేతలందరినీ కాంగ్రెస్‌లో చేరేలా పావులు కదిపింది. నూకల నరేష్‌రెడ్డికి సీనియర్ కాంగ్రెస్ నేత రామసహాయం సురేందర్‌రెడ్డి (ఆర్ఎస్) స్వయాన మేనమామ. ఈ పరిణామాల వెనుక



ఆర్ఎస్ వున్నారన్న ప్రచారం జరుగుతుంది.

ఖరారైన ముహూర్తం ?

ఈనెల 15 లేదా 17వ తేదీన కాంగ్రెస్ పార్టీలో చేరడానికి 'నూకల' సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. 'నూకల'తోపాటు బిఆర్ఎస్‌కు చెందిన సీనియర్ నేతలు నర్సింహులపేటకు చెందిన టేకుల యాదగిరిరెడ్డి, మరిపెడ నుండి కొంపెల్లి శ్రీనివాస్, కురవి నుండి బండి వెంకట్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, సురేందర్ జైన్‌తోపాటు మరో ముగ్గురు నేతలు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.



సీఎంను కలిసిన 'మార్నేని' దంపతులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి : సీఎం రేవంత్‌రెడ్డిని వరంగల్ డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు దంపతులు కలిశారు. తాజాగా బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన 'మార్నేని' దంపతులు ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, డిసిసిబి వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్లు చాపల యాదగిరి, పోలెపాక శ్రీనివాస్ తదితరులున్నారు. వీరి వెంట హరిప్రసాద్, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



జర్నలిస్టులను దూషించిన సెంట్రల్ జోన్ డీసీపీ

- తూర్పు జర్నలిస్టుల నిరసన

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ ఎస్ఎస్ఎం క్లబ్ వద్ద ఆదివారం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, సీతక్కలు పాల్గొన్న కార్యక్రమంలో పోలీసులు ఓవరాక్షన్ చేశారు. మీడియా కవరేజ్‌కి వచ్చిన జర్నలిస్టుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. మంత్రుల కార్యక్రమాన్ని కవరేజ్ చేస్తున్న హెచ్ఎంటీవీ జర్నలిస్ట్ నితీష్, ఎన్ఎస్ఆర్ టీవీ జర్నలిస్టు జన్ను శ్యామ్‌లను వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారి దుర్భాషలాడుతూ నెట్టేసి వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సభ ప్రాంగణంలోనే తూర్పు జర్నలిస్టులు డీసీపీ తీరును నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు. మీడియా కవరేజ్‌కి వచ్చిన జర్నలిస్టులపై డీసీపీ జులుం ఏంటని ప్రశ్నించారు. ఈ విషయంపై సోమవారం వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా, జిల్లా కలెక్టర్‌ను కలిసి డీసీపీపై ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.



గొర్రెల కాపరి కుటుంబానికి పరామర్శ


రైలు ఢీకొన్న స్థలాన్ని సందర్శించిన పశు సంవర్ధక శాఖ అధికారులు,జీఎంపీఎస్ బృందం సభ్యులు

నవతెలంగాణ-ఐనవోలు

రైలు ఢీకొని శనివారం రాత్రి గొర్రెలతో పాటు గొర్రెల కాపరి పోషాలు మృతి చెందగా ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పశు సంవర్ధక శాఖ జేడీ కేవీ నారాయణ, ఏడీ పి శ్రీనివాస్, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి లింగయ్య, బృందం సభ్యులు పరామర్శించారు. అనంతరం రైలు ఢీకొట్టిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జేడీ నారాయణ మాట్లాడుతూ గొర్ల కాపరితో పాటు గొర్రెలు మృత్యువాతపడటంపై ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ఆ కుటుంబ యజమాని మృతి చెందడంతో పాటు 15లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

గొర్ల కాపరి పోషాలు కుటుంబానికి ఆదుకోవాలి : కాడబోయిన లింగయ్య (జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి)

గొర్ల కాపరి పోషాలు, తన గొర్రెలు రైలు ఢీకొని మృతి చెందడంతో అతని కుటుంబం రోడ్డున పడిందని, వెంటనే ప్రభుత్వం బాధిత కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని ఆయన కోరారు. మృత్యువాతపడిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లించాలని జీఎంపీఎస్ ఐనవోలు మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్నరాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల ఉపాధ్యక్షులు పిండి రమేష్, డాక్టర్ కరుణాకర్‌రెడ్డి, రంజిత్ కుమార్, మహేష్ పాల్గొన్నారు.



కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

పర్వతగిరి: కార్యకర్తలను ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. హనుమకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గోరుగుట్ట తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, ఎంపీటీసీ బానోతు మంజుల, రవి నాయక్, మోహన్ నాయక్, యాకోబు నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు యాఖ్యా ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్, ఎంపీటీసీ సరోజన, బీసీ సెల్ నాయకులు అత్తి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్లెడలో వార్షిక బ్రహ్మోత్సవాలు

పర్వతగిరి : మండలంలోని కల్లెడలోని శ్రీ భూనీల సమేత శ్రీ ప్రసన్న కొలను వేంకటేశ్వరస్వామి వారి ఆలయం (కల్లెడ గుడి-మనగుడి)లో ఈ నెల 11నుండి 15 వరకు 15వ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్టు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా స్వామి వారి ఆలయానికి ధన రూపంలో సమర్పించే కానుకలను స్వయంగా కానీ ఫోన్ పే, గూగుల్ పే ద్వారా కానీ జమ చేయగలరని తెలిపారు. పూర్తి వివరాలకు 9533726958,9490124546 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

కష్టాల కడలిలో బల్దియా కార్మికులు

చాలీచాలని వేతనాలతో దుర్భరమైన జీవితాలు

మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు

అప్పుల్లో కూరుపోతున్న కార్మిక కుటుంబాలు

నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ మహానగర్ పాలక సంస్థ పరిధిలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు కష్టాల కడలిలో మునిగి తేలుతూ దుర్భరమైన జీవితాలను గడుపుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు మూడువేల మంది పారిశుధ్య కార్మికులు వివిధ విభాగాల్లో పని చేస్తున్నారు. అయితే వారికి నెలకు వచ్చేది అరకొర వేతనమే. అది సమయానికి రాకపోవడంతో కుటుంబాలను పోషించుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారికీ నెలకు వచ్చే జీతం కుటుంబ పోషణకు సరిపోకపోవడంతో ప్రయివేటు వ్యక్తుల వద్ద అధిక వడ్డీకి డబ్బులు తీసుకుని అప్పుల్లో కూరుకుపోతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పనికి తగ్గ వేతనం లేక కార్మిక కుటుంబాలు పస్తులు

పారిశుధ్య కార్మికులకు వారు చేసే పనికి తగ్గ ఫలితం లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. వేతనాలు సరిపోకపోవడంతో కుటుంబాలు పస్తులుండాల్సిన పరిస్థితి దాపురించింది. కార్మికులు విధుల్లోకి తెల్లవారుజామునే వెళ్లి నగర మంతా తెల్లవారేసరికి రోడ్లు, డ్రెయినేజీలు శుభ్రం చేయడంలో నిమగ్నమవుతారు. వారి శ్రమతో నగరాన్ని క్లీన్ సిటీగా మార్చడంతో దేశంలో జీడబ్ల్యుఎంసీకి వివిధ అవార్డులు సైతం వచ్చాయి. అయితే ఇంత చేస్తున్నా పారిశుధ్య కార్మికుల బతుకులు మాత్రం మారడంలేదు. రోజురోజుకి నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో వారికి వచ్చే నెల వేతనం సరిపోకపోవడంతో అర్థాకలితో అలమటిస్తున్నామని వారు ఆందోళన వ్యక్తం చేస్తుండటం గమనార్హం.

మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలం

పారిశుధ్య కార్మికులు తెల్లవారుజామునే విధుల్లోకి వెళ్తారు. వారు చెత్తా చెదారం, డ్రైనేజీ మురుగును శుభ్రం చేస్తుంటారు. ఈ క్రమంలో చాలా



మంది కార్మికులు అనారోగ్యం బారిన పడి ఆరోగ్య పరంగా, ఆర్థికపరంగా నష్టాల్లో కూరుకుపోతున్నారు. వారి వచ్చే జీతాలతో కుటుంబాలను పోషించుకోవడమే భారంగా మారగా వారు అనారోగ్యం బారిన పడితే వారి పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అయితే కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో బల్దియా తీవ్ర విఫలమవుతుందని పలువురు కార్మిక సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్మికులకు చేతికి గ్లౌజ్‌లు, మాస్కులు, కొబ్బరి నూనె తదితరు మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. కానీ వసతులు కల్పించడంలో బల్దియా పాలకవర్గం, అధికారులు తీవ్రంగా విఫలమవుతున్నారు.

ఇదిలా ఉంటే ఇది ఇలా ఉంటే మలేరియా అర్బన్ సెక్షన్‌లో 90మంది దినసరి వేతన కార్మికులు పని చేస్తున్నారు. వారిని సీజన్‌లో 4నెలలు, ఆరు నెలలకు ఒక్కసారి కౌన్సిల్ తీర్మానం ప్రకారం విధుల్లోకి తీసుకునేవారు. అయితే గత ప్రజాప్రతినిధులు మలేరియా విభాగంలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల వద్ద సుమారు రూ.12లక్షలు ఎల్ఐసీ పాలసీలు చేయించి వారిని ఏడాదికి ఒక్కసారి కౌన్సిల్ తీర్మానం ప్రకారం విధుల్లోకి తీసుకోవాలని ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. కానీ అలా కాకుండా ఇప్పటికైనా బల్దియా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోని మలేరియా విభాగంలోని కార్మికులను ఔట్ సోర్సింగ్ కింద తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.



మలేరియా కార్మికులకు పని భద్రత కల్పించాలి : (సింగారం బాబు (సీఐటీయూ కోశాధికారి)

వరంగల్ కార్పొరేషన్‌లో కార్మికులకు పని భద్రత కల్పించాలి. సమాన పనికి సమాన వేతనం అందజేయాలి. ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు అందించాలి. పారిశుధ్య కార్మికులకు ఏడాదికి రెండు యూనిఫాంలు, కొబ్బరి నూనె, జత బూట్లు, చీపురు కట్టలు అందించాలి. మాస్కులు, గ్లౌజులు అందజేయాలి. మలేరియా విభాగంలో విధులు నిర్వహిస్తున్న 90మంది సిబ్బందిని ఎలాంటి షరతులు లేకుండా ఔట్ సోర్సింగ్ కింద తీసుకోవాలి.

జర్నలిస్టులను దూషించడం సరైంది కాదు

టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బి దయాసాగర్

నవతెలంగాణ-వరంగల్

విధి నిర్వహణలో విధులు నిర్వర్తిస్తున్న జర్నలి స్టులను డీసీపీ భారీ దూషించడం సరైనది కాదని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బి దయాసాగర్, జిల్లా అధ్యక్షుడు అశోక్ తీవ్రంగా ఖండిస్తున్నామని డిమాండ్ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వరంగల్ ఎస్ ఎస్ ఎం క్లబ్ వద్ద ఆదివారం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ, సీతక్క లు పాల్గొన్న కార్యక్రమం ను మీడియా కవరేజ్ కి వచ్చిన జర్నలిస్టుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించడం సరైంది కాదన్నారు. మంత్రుల కార్యక్రమాన్ని కవరేజ్ చేస్తున్న



హెచ్ఎం టీవీ జర్నలిస్ట్ నితీష్, ఎన్ఎస్ఆ ర్ టీవీ జర్నలిస్టు జన్ను శ్యామ్ లను వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి భారీ పోరా, అంటూ నెట్టి వేయడంతో పాటు తిట్టడంను పూర్తిగా ఖండిస్తు న్నామని అన్నారు.నేడు నిర్వహించనున్న జర్నలిస్టుల ఆందోళనకు మద్దతు ప్రకటిస్తున్నామని, ఈ ఆందో ళన లో ఫెడరేషన్ సభ్యులు అందరూ విధిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రైతు ఆత్మహత్యలను నివారించాలి

పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలి

నవతెలంగాణ-నర్సంపేట

రైతు ఆత్మహత్యలను నివారించడానికి పంటలపై లాభాదాయకమైన కనీస మద్దతు ధరను కల్పించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మూడు శోభన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పీ.కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా విస్తృత సమావేశంలో శోభన్ ముఖ్య అతిథిగా మాట్లాడారు. పాలకుల విధానాల కారణంగా రైతులు పంటలపై గిట్టుబాటు ధర దొరక్క అప్పుల ఊబిలో కూరుకపోయారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతుల సంక్షేమం పూర్తిగా విస్మరించిందన్నారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను అమలు చేయడం ద్వారా రైతులు పండించిన పంటపై మార్కెట్‌లో కనీసం మద్దతు ధర రాకుండా పోయిందన్నారు. దేశంలో మత విద్వేశాలను రెచ్చకొడుతూ బీజేపీ పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. మణిపూర్ ఘటన ఇందుకు నిదర్శనంగా కన్పిస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్రం పంటలపై లాభాదాయకమైన కనీసం మద్దతు ధరను కల్పించడానికి చట్ట పరమైన భరోసా ఇవ్వాలన్నారు. ఈ క్రమంలో రైతులను వ్యవసాయం నుంచి దూరం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో పోరాటాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, ఉపాధ్యక్షులు కొరబోయిన కుమారస్వామి, కడియాల వీరాచారి, జిల్లా కమిటీ సభ్యులు ఇస్లావత్ నెహ్రూ, చింతకింది తిరుపతి, కట్కూరి శ్రీనివాస్‌రెడ్డి, లింగాల మల్లయ్య, జంగ మల్లికార్జున్, బిల్లా భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకిచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం

నెలాఖరులో రుణమాఫీపై నిర్ణయం

అల్లం బాలకిషోర్‌రెడ్డికి పార్టీలో సముచిత స్థానం

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి హామీ

నవతెలంగాణ-గీసుకొండ

ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఈ నెల చివరి వరకు రుణమాఫీపై నిర్ణయం తీసుకొని అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి సమక్షంలో మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రేవూరి పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిషలు కృషి చేస్తూ ప్రజలు, తోటి నాయకులు, కార్యకర్తల మన్ననలు పొందుతున్న అల్లం బాలకిషోర్‌రెడ్డికి పార్టీలో సముచిత స్థానంతో పాటు ఉన్నతమైన హోదాను కల్పిస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ తాటాకు చప్పుళ్లకు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలతో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగవుతుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో మనుగొండ గ్రామ వార్డు మెంబర్లు మర్రి యాదగిరి రజిత, కంబాల రాంబాబు మమత, మర్రి కోటి లింగం, మున్నూరు కాపు కులస్తులు తోట సాంబశివుడు, తోట రాజబాబు, సురేష్, అనిల్, రాజు ప్రణయ్, సుడిగ సుధాకర్‌తో పాటు 300మందికి పైగా బీఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సౌజన్య, కాంగ్రెస్ మండల నాయకులు అల్లం మర్రెడ్డి, కూసం రమేష్, కొమ్ము శ్రీకాంత్, మండల యూత్ అధ్యక్షులు ఆకులరుద్ర ప్రసాద్, మనుగొండ గ్రామ అధ్యక్షుడు కందికొండ రాజుకుమార్, మర్రి క్రాంతి, మాజీ సర్పంచ్ ఆకుల స్రవంతి, తోట కమలాకర్,రాజు, రాంబాబు, అనిల్, మర్రి చేరాలు, ఉదయ్ పాల్గొన్నారు.



హన్మకొండ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శ్యామల గార్డెన్‌లో అంతర్జాతీయ మహిళల దినో త్సవం నిర్వహించారు. ఇందులో రోటరీ మహిళలను సన్మానించారు. ఈ సంద ర్భంగా యూనివర్సిటీ లా కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. శోభారెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో విధి నిర్వహణలో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూనే తల్లిగా, చెల్లిగా, అక్కగా, కూతురుగా కుటుంబ బాధ్యతలను సైతం సమర్థవంతంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. రొటేరియన్ మంజుల మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించడంతో పాటు రోటరీ మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మెడ్ హెల్త్ డైరెక్టర్స్ డాక్టర్ శ్రీపాల్, డాక్టర్ మానసలు 200 మందికి అల్పాహారం అందించి మెడ్ హెల్త్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో రొటేరియన్స్ అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ అన్నం రవీంద్రనాథ్, సెక్రటరీ శిరీష్ కుమార్, ట్రెజరర్ నరేష్, డాక్టర్ శరత్, బిల్డర్ హరిబాబు, ఆర్తో డాక్టర్ శ్రీ పాల్, గైనకాలజిస్ట్



డాక్టర్ మానస, సూర్య ,శ్రీనివాసరావు , సతీష్, కే. ఇంద్ర సేనారెడ్డి, ఎస్. ప్రభాకర్ రెడ్డి రోటరీ సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి 'పొంగులేటి'ని కలిసిన రంజిత్‌రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

జిల్లాలో, కాకతీయ యూనివర్సిటీలో వివిధ అభివద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు హాజరైన గహ నిర్మాణ శాఖ, పౌరసరఫరాల శాఖ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని హనుమకొండ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీరమల్ల రంజిత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచపుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ సంవత్సరాల బి ఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు అవమానాలు జరిగాయి, సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ కల్పించిన తెలంగాణ ప్రజలు నియంతత్వ పాలనకు స్వస్తి పలికి కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి పూర్తి మెజార్టీ కట్టబెట్టిన తెలంగాణ యావత్ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన 6 గ్యారంటీలు పథకాలు అమలు చేసి సంక్షేమ పరిగతిని సాధించి తెలంగాణ ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు.



సావిత్రిబాయి పూలే వర్ధంతి

నవతెలంగాణ-శాయంపేట

వితంతువులను అశుభంగా భావించే హిందూ సమాజంలో వారికి విద్యను అందించేందుకు దేశంలోనే మొదటి మహిళా పాఠశాలను స్థాపించిన ఘనత సావిత్రిబాయి పూలేకే దక్కుతుందని అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షులు నాగుల పవన్ కళ్యాణ్ అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ఆమె సేవలను కొనియాడారు. సావిత్రి బాయి పూలె జీవితాన్ని స్ఫూర్తి గా తీసుకొని సమాజంలో మహిళలు ముందుకు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘము ఉపాధ్యక్షులు మగ్గం సురేష్, నాయకులు కొంగర రాజశేఖర్, పరుమాండ్ల ప్రమోద్,సాయి తిలక్, నాలికె తరుణ్ పాల్గొన్నారు.

హోంగార్డుకు సన్మానం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హన్మకొండ చౌరస్తా కాకాజీ కాలనీలోని శ్రీ జలేశ్వరాలయం దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఈ దేవాలయంలో సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఇందులో ఖానాపురం పోలీసుస్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న కందికొండ రమేష్‌కు ఈ ఆలయం వద్ద డ్యూటీ పడింది. అయితే ఆలయానికి వచ్చిన సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డ్యూటీ నిర్వహించినందుకు గాను దేవాలయ నిర్మాణ కమిటీ చైర్మెన్ మట్టి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో హోంగార్డును శాలువాతో సన్మానించి మెమోంటో అందజేసి అభినందించారు.



సీఎం రేవంత్, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

నవతెలంగాణ-పరకాల

సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చడంతో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పరకాల ఆర్టీసీ డిపో ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులకు సీఎం ఇచ్చిన హామీని 21శాతం ఫిట్మెంట్తో, పీఆర్సీని ఇచ్చిన మూడు నెలల్లోనే నెరవేర్చడం గొప్ప విషయమన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవేందర్‌గౌడ్, మల్లారెడ్డి, చేనేత సెల్ అధ్యక్షులు దాసరి బిక్షపతి, మచ్చ సుమన్, సూర సతీష్, అనంత్, సదన్‌కుమార్, నాగరాజు, వేణు, ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నాగుర్ల జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని గూడెప్పహడ్ సెంటర్లో తెలంగాణ ఉద్యమకారుడు ఎండీ బాబుమియా (చిరు) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని తెలంగాణ ఉద్యమకారులంత గుడెప్పహడ్ సెంటర్లో నాగుర్ల జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి బాణా సంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు.

ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

ప్రొఫెసర్ మల్లారెడ్డి

నవతెలంగాణ-హన్మకొండ

కాకతీయ యూనివర్సిటీ గణిత విభాగంలో విద్యను అభ్యసించి ప్రభుత్వ కొలువులు సాధించిన పలువురు విద్యార్థులను గణిత విభాగ అధ్యాపకులు ఆదివారం అభినందించారు.ఈ కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్టార్ డీన్ ఆఫ్ సైన్సెస్ ప్రొఫెసర్ పి. మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధ్యాయ, అధ్యాపక నియామకాలు పొందిన అభ్యర్థులు ప్రతినిత్యం నేర్చుకుంటూ ఇతరులకు తోడ్పడుతూ మంచిని పెంచుతూ పంచుతూ ఎదగాలని ప్రొఫెసర్ భార్గవిశర్మ ఆకాంక్షించారు. గురుకుల డిగ్రీ కళాశాల లెక్చరర్స్‌గా ఆరుగురు, జూనియర్ లెక్చరర్స్ గా 18, పీజీటీ, టీజీటీలుగా ఆరుగురు ఉద్యోగాలు పొందారు. ఈ కార్యక్రమంలో , ప్రొఫెసర్. తిరుమల దేవి, ప్రొఫెసర్. బిఎస్ఎన్ఎల్ సౌజన్య, ప్రొఫెసర్. సోమయ్య విశ్రాంత ఆచార్యులు ఉమామహేశ్వరి పాల్గొని విద్యార్థులను అభినందించారు.

పట్టాలు ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-హన్మకొండ

న్యూ శాయంపేటలోని సర్వే నంబర్ 579లో గల బండను కొట్టి చదును చేసిన కార్మిక కుటుంబాలకు పట్టాలు ఇప్పించాలని ఆదివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి ఎమ్మార్పీఎస్,న్యూ శాయంపేట పరిధిలోని బండ కార్మికులు వినతిపత్రం అందజేసారు. అనంతరం ఎమ్మార్పీఎస్, బండ కార్మికులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ తాత ముత్తాతల నుండి నేటి వరకు బండ మీద ఆధారపడి జీవనం కొనసాగించామని, నేడు ఆ బండ తరిగిపోయి జీవనోపాధి కోల్పోయమని తెలిపారు. తాము బండ కొట్టి చదును చేసుకున్న స్థలానికి పట్టాలిచ్చి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పి జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ, వేల్పుల సూరన్న, ఎమ్మెస్పి వరంగల్ జిల్లా ఇంఛార్జి మంద రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ ,ఎంఈఎఫ్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంద చిన్న రాజు మాదిగ, ఎంఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు చేతాళ్ల శివ మాదిగ, బండ కార్మికులు గద్దల సుదర్శన్, మంద విశాల్, మంద రవి, జన్ను దిలీప్, మంద వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

31వ డివిజన్ న్యూ శాయంపేటకు ఎమ్మెల్యేగా మొట్టమొదటిసారిగా వచ్చిన నాయిని రాజేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణా సంచా కాల్చి శాలువాలు, గజమాలలతో స్వాగతం పలికారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు డివిజన్ అధ్యక్షులు సురేందర్, మాజీ కార్పొరేటర్ వేల్పుల



మోహన్‌రావు ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి సుమారు 300మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి నాయిని కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు రమేష్, ప్రధాన కార్యదర్శి వెల్దండి రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిండి రమేష్ , ఉపాధ్యక్షులు గంధ్రతి యాదగిరి, ముఖ్య సలహాదారులు తాళ్లపల్లి రాజు సీనియర్ నాయకులు కనుకుంట్ల కష్ణ, ముప్ప వేణు, గాడిపల్లి మహేష్ , వేల్పుల మల్లన్న, బండారి మురళి, వేల్పుల రమేష్, నాయకులు యూత్ నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలన అంటేనే దగా..

ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం

నాయకులు వస్తుంటారు..పోతుంటారు

కార్యకర్తలే నా బలం, బలగం

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ-పరకాల

కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, వచ్చే ఎంపీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పట్టణంలోని పద్మశాలి భవన ప్రాంగణంలో ఆదివారం పరకాల, నడికూడ మండలాల బీఆర్ఎస్ నాయకుల, కార్యకర్తల విస్తత సమావేశం నిర్వహించగా చల్లా ధర్మారెడ్డి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందని విమర్శించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి కనబడటంలేదా అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే దగా, మోసమని, కార్యకర్తలు వస్తుంటారు.. పోతుంటారు కానీ కార్యకర్తలే నా బలం, బలగమని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో లేనంత మాత్రాన కార్యకర్తలు అధైర్య పడొద్దని, కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఎన్నో అభివద్ధి



పనులు చేశానని, మన పార్టీలోని వెన్నుపోటుదారుల వల్ల తాను ఓడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందరూ పార్టీలు మారుతున్నారని, ఎవరూ కుంగిపోవద్దన్నారు. పది మంది పోతే 100మంది కార్యకర్తలు పుట్టుకొస్తారని కార్యకర్తల్లో ధైర్యం నింపారు. కాంగ్రెస్ పార్టీ అంటే దగా మోసమని, ప్రజాపాలనపై దష్టి పెట్టాలని, పార్టీ ఫిరాయింపుల మీద కాదని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై చిల్లర రాజకీయాలు చేస్తే వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పి ఓడిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరకాల, నడికూడ మండలాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణాను అప్పుల రాష్ట్రంగా మార్చిన బీఆర్ఎస్

టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్‌టీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ కతజ్ఞతలు తెలిపారు. కాకతీయ విద్యాలయం జర్నలిజం డిపార్ట్మెంట్‌లో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర ప్రథమ కార్యవర్గ సమావేశంలో కటకం రమేష్ మాట్లాడారు. ఇటీవల మాజీ మంత్రి హరీష్‌రావు ఏసీ గదుల్లో ఉన్న వారికి జీతాలు ఇస్తున్న ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇవ్వకుండా జాప్యం చేస్తుందని మాట్లాడటం చూస్తే రైతులకు, ఉద్యోగులకు పంచాయితీ పెడుతున్నట్టుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.హరీశ్‌రావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మిలుగు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మిగిల్చిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి టీఆర్‌టీఎఫ్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. మాజీ మంత్రి



హరీశ్‌రావు వాఖ్యలకు నిరసనగా కేయూ సర్కిల్‌లో టీఆర్‌టీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి అశోక్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు సమత, కిరణ్ జ్యోతి, ఏపీ తెలంగాణ కో కన్వీనర్లు విష్ణుమూర్తి, కిషన్, రాజు, బాపురావు, మధు, రాజు, కష్ణమూర్తి, రవీందర్, ప్రభాకర్ రావు, రామ్మూర్తి, మురళి, షెడ్రెక్, రాంరెడ్డి పాల్గొన్నారు.

నియోజకవర్గస్థాయి షటిల్, బాల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్

నవతెలంగాణ-ఆత్మకూరు

పరకాల నియోజకవర్గ షటిల్, అండ్ బాల్, బ్యాట్మెంటన్ టోర్నమెంట్ గడెప్పహడ్ శ్రీ సత్యసాయి ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కీ,, శే,, నాగబండి చంద్రశేఖర్ స్మారకార్థం వారి కుమారుడు నాగబండి శ్రీనివాస్ సౌజన్యంతో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాగబండి శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడల్లో యువత ఆసక్తి కనబర్చేలా తనవంతు సహాయ సహకారాలు ప్రోత్సాహం అందిస్తామన్నారు. ప్రతి సంవత్సరం తన తండ్రి స్మారకార్థం వివిధ రకాల క్రీడలు నిర్వహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అతిధులు శ్రీనివాసుని సన్మానించి అభినందించారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన మొత్తం 21 టీములలో మొదటి బహుమతి గెలుచుకున్న గోగికారి ప్రసాద్ (ఆత్మకూరు), పైండ్ల శ్రీను టీంలకు రూ.10016 రూపాయల నగదు షీల్డ్, రెండో బహుమతి గెలుచుకున్న చింతం రాజేష్, వడ్డెపల్లి వేణు టీం లకు రు.5016 రూపాయల నగదు, షీల్డును నిర్వాహకులు



నాగబండి శ్రీనివాస్ ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పగడాల చంద్రమౌళి , డాక్టర్ పురాణం వెంకట్ రాములు, సీనియర్ ఉపాధ్యాయులు పోరెడ్డి బుచ్చిరెడ్డి, గండు గోపిచంద్, సాంబారి శరత్, గొల్లపెల్లి వరుణ్, జన్ను అనిల్ మరియు క్రీడాకారులు గోనె శంకర్, ముత్యాల నరేష్,రోహన్, రామకష్ణ, దేవేందర్, అరవింద్, మోయిన్, దినేష్ పాల్గొన్నారు.

చలివాగులో చేపలు పట్టేందుకు అనుమతి లేదు

ప్రాజెక్టులో వలలు వేస్తే కఠిన చర్యలు

మత్స్య సొసైటీ చైర్మన్ రాజమౌళి

నవతెలంగాణ-శాయంపేట

చలివాగు ప్రాజెక్టులో మత్స్య కార్మికులు చేపలు పట్టుటకు అనుమతి లేదని, ఎవరైనా ప్రాజెక్టులోకి దిగి వలలు వేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దకోడపాక మత్స్య సొసైటీ చైర్మన్ గండి రాజమౌళి అన్నారు. మండలంలోని జోగంపల్లి శివారులోని చలివాగు ప్రాజెక్టు తూము వద్ద మత్స్య సొసైటీ సర్వసభ్య సమావేశం ఆదివారం చైర్మన్ గండి రాజమౌళి అధ్యక్షతన జరిగింది. చలివాగు ప్రాజెక్టులో ప్రభుత్వం వచ్చే మత్స్య శాఖ నుండి 10 లక్షల 50 వేల ఉచిత చేప పిల్లలు పోసిందని, సొసైటీ నుండి కూడా చేప పిల్లల కొనుగోలు చేసి ప్రాజెక్టులో పోస్తామని తెలిపారు. చేప పిల్లలు పెరిగి పెద్దయ్యాక మరల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి సభ్యుల ఆమోదం మేరకు ప్రభుత్వం నుండి ఫిషింగ్ ఆర్డర్ తీసుకొని వచ్చి చేపలు పట్టుతామని



అన్నారు. మత్స్య కార్మికులు ప్రాజెక్టులో దిగి చేపలు పట్టవద్దని డైరెక్టర్లు, 13 గ్రామాల సభ్యుల ఆమోదంతో ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు చైర్మన్ రాజమౌళి తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు ఐరబోయిన రాజు, కార్యదర్శి మోరే నరేష్, డైరెక్టర్లు పల్లెబోయిన సురేష్, కుక్కల తిరుపతి, ఆనంద్, ఐరబోయిన తిరుపతి, అన్నబోయిన శంకర్, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



అమావాస్య పాయసం పంపిణీ

నవతెలంగాణ-నయీంనగర్

హనుమకొండ జిల్లా చింతగట్టు గ్రామంలో మహర్షి గోశాల చారిటబుల్ ట్రస్ట్ సర్జన రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం అమావాస్య రోజున 'అమావాస్య పాయసం' ముక్కుల్లో డ్రాప్స్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గుండె జబ్బులు, మానిసక ఒత్తిడి, కంటి సమస్యలు, మెదడు సంబంధిత వ్యాధులు, పక్షవాతం, ఫిట్స్ వంటి వ్యాధులకు ఈ పాయసం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మహర్షి గోశాల వారికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రి ప్రభాకర్, మన్నే బాబురావు తో పాటు ఇతరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఉచిత కోచింగ్ ఎంట్రన్స్ పరీక్ష

నవతెలంగాణ-సుబేదారి

ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో వివిధ పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇవ్వడానికి గాను అర్హత పరీక్షను ఆదివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం1030 మంది దరఖాస్తు చేసుకోగా 670 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించినట్టు పేర్కొన్నారు. పరీక్షలను పరిశీలించిన వారిలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్ జగన్ తదితరులు ఉన్నారు.

రాబోయే ఎన్నికల్లో మోడీ ఓటమి ఖాయం

- చలో ఢిల్లీకి మద్దతుగా జిల్లా కేంద్రాల్లో నిరసనలు

-కేఎస్ఎం రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్

నవతెలంగాణ-కాశిబుగ్గ

రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ఓటమి తప్పదని సంయుక్త కిసాన్ మోర్చా(కేఎస్ఎం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ అన్నారు. ఆదివారం వరంగల్ నగరంలోని అబ్బనికుంటలో గల రైతు భవన్‌లో సంయుక్త కిసాన్ మోర్చా వరంగల్ జిల్లా కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండించి దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతల పంటలకు కనీసం మద్దతు ధర చట్టం చేసి రుణ విముక్తి చేయాలని డిమాండ్ చేస్తూ సుదీర్ఘకాలంగా పోరాడుతుంటే అండగా ఉండాల్సిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్బంధం అనిచివేత చర్యలు చేపట్టి రైతు వ్యతిరేక ముద్ర వేసుకుందన్నారు. మోడీ ప్రభుత్వం దివంగత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్‌కు భారతరత్న ఇచ్చి సత్కరించిందని కానీ, స్వామినాథన్ వ్యవసాయ అభివద్ధికి చేసిన సూచనలు మాత్రం తుంగలో తొక్కిందని ఇద్దేవా చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు రైతు ఉద్యమాలకు కొనసాగుతాయని వారికి అన్ని వర్గాల ప్రజలు అండగా ఉంటారని తెలిపారు. అందులో భాగంగా ఈనెల 14న చలో ఢిల్లీకి ఎస్కేయం పిలుపునిచ్చిందని, దీనికి మద్దతుగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎస్ కే యం రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి జిల్లా కన్వీనర్లు కుసుంబ బాబూరావు, వీరగోని శంకరయ్య, రాచర్ల బాలరాజు, చిర్ర సూరి, జిల్లా నాయకులు ఓదెల రాజన్న, మంద రవి, ఊరటి అంశాల్ రెడ్డి, సిరుల రవీందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు దగ్ధమైన బాధితులకు సాయం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చెరువు కొమ్ముతండాలో ఇటీవల అగ్ని ప్రమాదానికి ఇండ్లు దగ్ధమైన విషయం తెలిసిందే. ఆదివారం బాధితులను మాజీ జెడ్పీటీసీ పంతులునాయక్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్ పరామర్శించి బాధితులకు ఆర్థికసాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదల నివాస గహాలు కాలిపోవడం బాధాకరమన్నారు. అగ్నికి దగ్ధమైన మూడు గహాల బాధితులకు పంతులు నాయక్ ఒక్కొక్కరికి రూ.2వేల ఆర్థికసాయం చేశారు. జిల్లా కోఆప్టెడ్ సభ్యులు సర్వర్ బట్టలు సమకూర్చారు. మాజీ ఉపసర్పంచ్ బాలాజీ బియ్యం నిత్యావసర సరుకులను అందించారు.ఈ కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ దేశీరాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగు కుమార్, నాయకులు చీమల బిక్షపతి,పిండి వెంకటేశ్వర్లు, ధారావత్ బాలు, రమేశ్, బానోత్ ఈరు, చంద్ర, ధర్మాతండా పెద్దలు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా భీమాచారి

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన జక్కోజు బీమాచారి నియమితులయ్యారు. ఆదివారం తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మదన్‌మోహన్, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ లాలుకోట వెంకటచారి ఆదేశాల మేరకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కష్ణమాచారి భీమాచారి కి నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా కష్ణమాచారి మాట్లాడుతూ సాంప్రదాయ వత్తుల వికాసం కోసం మరింత కషి చేయాలని భీమాచారికి సూచించారు.

'పూలే'కు భారతరత్న అవార్డు ప్రకటించాలి

నవతెలంగాణ-నర్సంపేట

సావిత్రి భాయి పూలే కు భారత రత్న అవార్డు ఇవ్వాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ఎస్టీ బాలికల కళాశాల హాస్టల్ లో ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ భారతదేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళల చదువు కోసం, సమాజంలో అసమానతలు తొలగించడం కోసం నిరంతరం పాటుపడిన మహిళ చైతన్య మూర్తి సావిత్రి భాయి పూలే అన్నారు. సమాజంలో రుగ్మతలు రూపు మాపడానికి విశేష కషి చేసిన సామాజిక మహిళ ఉద్యమకారుని సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా భారతరత్న అవార్డు ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో నాయకులు పార్థు రమేష్, ప్రవళిక, స్వప్న, రమ్యశ్రీ, గంగ రచన, మౌనిక, ఝాన్సీ పాల్గొన్నారు.

నవతెలంగాణ
3
జనగామ
సోమవారం | మార్చి 11, 2024 | www.navatelangana.com

కస్తూర్బాలో విద్యార్థినిలకు పుచ్చకాయల పంపిణీ

- వ్యాపారికి అండగా గంట రవీందర్

నవతెలంగాణ-పాలకుర్తి



ఆరుగాలం కష్టపడి మండే ఎండల్లో పుచ్చకాయలు అమ్ముకునే వ్యాపారికి మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ అండగా నిలిచాడు. ఆటోలో రోడ్డుపై పుచ్చకాయల వ్యాపారం చేస్తున్న కుమారస్వామి వద్ద నుండి ఆదివారం గంట రవీందర్ పుచ్చకాయలను కొనుగోలు చేసి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల విద్యార్థినిలకు ఉచితంగా పంపిణీ చేశారు. సమాజంలో సేవ చేయడం కొందరికి మాత్రమే సాధ్యమని, ప్రతి ఒక్కరూ సేవా భావంతో ముందుకు సాగాలని గంట రవీందర్ కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి, వావిలాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజయడైరీ సొసైటీ మండలాధ్యక్షులుగా సాదం రమేష్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



చిల్పూర్ మండలంలోని విజయడైరి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం సొసైటీ అధ్యక్షులుగా క్రిష్ణాజీ గూడెం గ్రామానికి చెందిన సాదం రమేష్ నూతనంగా ఆదివారం ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోచిల్పూర్ మండలంలోని సొసైటీ సమావేశం జరిగింది. మండల ఉపాధ్యక్షులుగా వడ్లురి వేంకటాద్రి, కార్యదర్శి కాసాని నాగరాజు, కమీటి సభ్యులుగా లకావత్ శ్రీనివాస్, పులి సంపత్, బర్మ రవి, భూక్య శ్రీనివాస్, నిమ్మ సౌజన్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షులు సాదం రమేష్ మాట్లాడుతూ ఈ కమీటి ఐదు సంవత్సరాల వరకు కొనసాగుతుందని, విజయడైరీ పాల ఉత్పత్తిదారులకు ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారం కోసం పాటుపడతానని అన్నారు.



ఆగిపోయిన దేవాదుల కాలువ..!

- తడి ఆరి పోతున్న పంటలు - ఆందోళన చెందుతున్నరైతులు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండలంలోని గూడూరు పొలిమేరలో పడమర దిశలో కొంత భాగము, ఇరవెన్ను, బమ్మెర శివారులో కొద్ది పరిమితిలో రెండు కాలువల పారుతున్న నీటి ద్వారా పరిసర ప్రాంతాల రైతులు పంటలు సాగు చేస్తున్నారు. కాగా గూడూరు పరిసరాల్లో పారుతున్న కాలువలో నెల రోజుల క్రితమే నీరు రావడం నిలచిపోయిందని రైతులు అంటున్నారు. ఇరవెన్ను పరిసరాల్లో పారుతున్న ఉప కాలువ ఆగిపోయి 15 రోజులు అవుతుందని స్థానిక రైతులు పేర్కొంటున్నారు. కాలువ నీరు వస్తుందన్న ఆశతో పంటలు వేయగా అకస్మాత్తుగా ప్రభుత్వం నీటి పారుదలను నిలిపివేయడంతో ముఖ్యంగా మొక్కజొన్న, వరి పంటలు ఎండుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదే విధంగా ఇంకా కొంతకాలం కొనసాగితే పెట్టుబడి పోగా, శ్రమ వృధా అయ్యే పరిస్థితి ఉందని రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా నేటిపారుదల శాఖ సంబంధించిన అధికారులు చొరవ తీసుకొని వెంటనే నీరు విడుదల చేయాలని రైతులంతా ఆశతో ఎదురుచూస్తున్నారు.

తక్షణమే నీరు విడుదల చేయాలి : దునూరి మదార్, ప్రజా సంఘాల నాయకులు



గత 15 రోజులుగా నీరు విడుదల ఆగిపోవడంతో వేసిన పంటలు ఎండపోతున్నాయి. దేవాదుల మేన్ కాల్వ నుండి పరిమిత సంఖ్యలో సాగునీరు కాలువలు పూర్తి అయినందున, ఉన్న కాలువల ద్వారానైనా నీరు పంట కాలం పూర్తయ్యే వరకు విడుదల చేయాలి.

నీరు పంపింగ్ జరుగుతుంది : పి.రఘు, దేవాదుల ఏఈ

రిజర్వాయర్‌లో నీరు తగ్గుదలకు వచ్చినందున నీటి విడుదలను ఆపివేయడం జరిగింది. ప్రస్తుతం గణపురం రిజర్వాయర్‌లోకి నీటి పంపింగ్ జరుగుతుంది. త్వరలోనే కాలువలకు నీరు విడుదల చేస్తాము.

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- బచ్చన్నపేట పట్టణాధ్యక్షులు కోడూరి మహాత్మ చారి

నవతెలంగాణ-బచ్చన్నపేట

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని బచ్చన్నపేట పట్టణాధ్యక్షుడు కోడూరు మహాత్మ చారి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల పార్టీకి కల్పించిన కొమ్మూరి ప్రతాపరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నేడు భద్రాచలం వేదికగా ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారిని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు పథకాలు అమలు చేసి మరో పథకం ఇందిరమ్మ ఇండ్లు పథకం అమలు చేస్తూ పేదింటికలను నెరవేరుస్తుందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించు కోవడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-పాలకుర్తి

బహుజన సమాజానికి సావిత్రిబాయి పూలే ఆదర్శమని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్చార్జి పులి గణేష్ అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా గణేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, యూత్ నాయకుడు మార్గం సాయి సందీప్ తేజ, గూడూరు లెనిన్, జమాలుద్దిన్, ఇమ్మడి వీరన్న, మాడరాజు యాకయ్య , పుప్పాల రామ్మోహన్ చారి, నరసింహ చారి, మారోజు భాస్కర చారి, రాపాక రాము, సోమనర్సయ్య, రాజు, టి.శ్రీనివాస్, తాడురు రమేష్, జి.సురేష్, రవి, మదనచారి, మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్య సంఘం సభను జయప్రదం చేయాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం (టీఎంకేఎంకేఎస్)జిల్లా కేంద్రంలో నేడు జరిగే రాష్ట్ర స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్ కోరారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కారులందరికీ గృహలక్ష్మి ద్వారా అర్హులైన వారికి ఇండ్లు ఇవ్వాలని, వర్షాకాల సీజన్లో ఉచిత చేప పిల్లలకు బదులు నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. 50యేండ్లు నిండిన ప్రతీ కార్మికుడికి పెన్షన్ సౌకర్యం, జిల్లా కేంద్రంలో మత్స్య భవన ఏర్పాటు, ప్రతీ మండల కేంద్రంలో ఆధునిక చేపల మార్కెట్లు, మద్దతు ధర ప్రకటించాలని కోరారు. మరిన్ని సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంలో విజయ ఫంక్షన్ హాలులో సమావేశం జరగనుందని, రాష్ట్ర స్థాయి ప్రతినిధులు హాజరు కానుండగా, అధిక సంఖ్యలో మత్స్య కార్మకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వడపల్లి రాజు, మండలాధ్యక్షుడు చొప్పరి బిక్షపతి, మండల కార్యదర్శి గోనెల వెంకన్న, నాయిని రామస్వామి, కండ్లకొల్ల కిషన్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రయోజనాల కోసమే పొత్తు : భాస్కర్

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు బీఎస్పీ, టిఆర్ఎస్ పొత్తు పెట్టుకున్నాయని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు పడమటిరెడ్డి భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీఎస్పీ పార్టీని లేకుండా చేసేందుకు కుట్రలు చేశారని తెలిపారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు రాష్ట్రంలో ఉన్నత పదవులు ఇస్తామని కాంగ్రెస్ కుట్రలు చేసినప్పటికీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పదవులకు ఆశపడకుండా తిప్పి కొట్టాడని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా బీఎస్పీ, టీఆర్ఎస్ కలిసి ఉద్యమాలు చేస్తామని తెలిపారు. బహుజనుల ఐక్యమత్యానికి పొత్తు దోహదపడుతుందని తెలిపారు. రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో బీఎస్పీ, టీఆర్ఎస్ విజయం సాధిస్తుందన్నారు.

నెర్రలు బారుతున్న పొలాలు... ఆందోళనలో రైతన్న..!

- అడుగంటిన భూగర్భ జలాలు
- సాగు నీరు లేక ఎండిన దేవాదుల కాలువలు
- వరుస తడులతో సతమతమవుతున్న రైతులు
- సాగునీరు అందించి పంటలను కాపాడాలని రైతుల వేడుకోలు

నవతెలంగాణ-పాలకుర్తి





ఆరుగాలం కష్టపడి పంటలను సాగు చేస్తే, పంట చేతికందే సమయంలో పంట పొలాలకు సాగునీరు అందకపోవడంతో రైతన్న ఆందోళనకు గురవుతున్నాడు. పొట్ట దశలో ఉన్న పొలాలు సాగునీరు లేక నెర్రెలు బడడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమంటూ ఎదురుచూస్తున్నారు. సరిపడా సాగునీరు లేకపోవడంతో వరుస తడులతో పంట పొలాలను కాపాడుకునేందుకు సర్వం శ్రమిస్తున్నారు. భూగర్భ జలాలు అడుగంటడంతో బోరు, బావుల్లో నీరు లేక పంటలకు సాగునీరు అందే పరిస్థితి లేదు. దేవాదుల వరద కాలువ ద్వారా సాగునీరు అందుతుందని అనుకుంటే రైతులకు నిరాశే మిగిల్చింది. సాగునీరు లేకపోవడంతో దేవాదుల కాలువలు ఎండిపోయాయి. దేవాదుల కాలువ ద్వారా సాగునీరుకోసం రైతులు ఎదురుచూస్తూ పడిగాపులు కాస్తున్నారు. బోరు, బావులతోపాటు దేవాదుల వరద కాలువపై రైతులు ఆధారపడి పంట పొలాలను సాగు చేసుకోవడంతో దేవాదుల కాలువ ఎండిపోవడం, భూగర్భ జలాలు అడుగంటడంతో బోరు బావులు సాగునీరు అందించక పోవడంతో పంట పొలాలు ఎండి నెర్రెలుబారే ప్రమాదం ఉందని రైతులు లబోదిబోమంటున్నారు. పంటలు చేతికందే సమయంలో దేవాదుల సాగునీరు అందకపోవడం రైతులు ఆవేదన చెందుతున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గత ప్రభుత్వం రైతుల ఓట్లు దండుకోవడానికి సమయపాలన లేకుండా రైతులకు సాగునీరు అవసరం లేని సమయంలో దేవాదుల కాలువ ద్వారా నీటిని వృథాగా వదిలి పెట్టారనే విమర్శలు ఉన్నాయి. నిరంతరం వరద కాలువ వస్తుందని ఆశతో పంట పొలాలను సాగు చేసుకుంటే పంట చేతికందే సమయంలో పొట్ట దశలోనే కాలువ ఎండిపోవడం, పంట పొలాలకు సాగునీరు అందకపోవడం గత పాలకుల నిర్లక్ష్యానికి శాపంగా మారింది. దేవాదుల వరద కాలువతో పాటు ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా, బోరు, బావుల ద్వారా పాలకుర్తి కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో 40 వేల ఎనిమిది వందల మూడు ఎకరాల పొలాలను రైతులు సాగు చేసుకున్నారు. పాలకుర్తి మండలంలో 18990, కొడకండ్ల మండలంలో 9313, దేవరుప్పుల మండలంలో 12, 500 ఎకరాల్లో రైతన్నలు పొలాలను సాగు చేసుకున్నారు. కొడకండ్ల మండల రైతాంగానికి మాత్రమే ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా సాగునీరు అందుతుండగా... పాలకుర్తి, దేవరుప్పుల మండలాల రైతులకు దేవాదుల వరద కాలువ ద్వారా సాగునీరు అందుతుంది. దేవాదుల వరద కాలువలో సాగునీరు లేక ఎండిపోవడంతో పాలకుర్తి, దేవరుప్పుల మండలాల్లోని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. స్టేషన్‌ఘన్పూర్ నుండి పాలకుర్తి, దేవరుప్పుల మండలాలకు సాగునీరు అందించే 4 ఎల్ కెనాల్ సుమారు 14 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. 4 ఎల్ కెనాల్ నుండి పాలకుర్తి, దేవరుప్పుల మండలాలకు సాగునీరు అందడంలో సరిపడా సాగునీరు అందకపోవడంతో పంట పొలాలు ఎండిపోయేందుకు దారితీస్తున్నాయి. 4 ఎల్ కెనాల్ నుండి పాలకుర్తి మండలం వరకు మధ్యలో సాగునీరు రాకుండా అడ్డుకట్టలు వేయడంతో రైతులకు రైతులకు మధ్య గొడవలకు దారి తీసే ప్రమాదం ఉన్నది. గత పాలకుల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారిందని, రైతుల అవసరాల కోసం కెనాల్‌లో ఓటీలు నిర్మించకుండా నిర్లక్ష్యం చేయడమే పంటలు ఎండిపోవడానికి దారితీసాయి. ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి స్టేషన్‌ఘన్పూర్ రిజర్వాయర్‌కు ఒకే పంప్ సెట్టు పనిచేయడం, పంపుసెట్టు ద్వారా వచ్చే సాగునీరు ఎప్పటికప్పుడు వెళ్లిపోవడంతో రిజర్వాయర్లో నీటి నిలువ తగ్గుతుందని అధికారులు తెలిపారు. వరద కాలువ ద్వారా కుంటలను, చెరువులను నింపకపోవడం సరైన సాగునీరు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని అధికారులు తెలిపారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది మూడు ఫీట్లు భూగర్భ జిల్లాలు అడుగంటాయన్నారు. దీని ద్వారా బోరు, బావుల్లో సరిపడా నీరు బయటకు రావడం లేదని అధికారులు వివరించారు. పొట్ట దశలో ఉన్న పంట పొలాలకు నెల రోజులు సరిపడా సాగు నీరు ఉంటేనే రైతు ఫలితం అనుభవిస్తాడని, సాగునీరు అందకుంటే పెట్టుబడులు భారంగా మారే ప్రమాదం ఉందని రైతులు వాపోతుచున్నారు. దేవాదుల వరద కాలువ ద్వారా పంట పొలాలను కాపాడేందుకు సాగునీరు అందించేందుకు ప్రజా ప్రతినిధులు అధికారులు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వం చొరవ చూపాలి : మాచర్ల సారయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు. గూడూరు



రైతులకు చేతికందే సమయంలో పొట్ట దశలో ఉన్న పంట పొలాలను కాపాడేందుకు ప్రభుత్వం చొరవ చూపాలి. దేవాదుల వరద కాలువ ద్వారా సాగునీరు అందించాలి. అంట చేతికందే తరుణంలో వరద కాలువలో సాగునీరు రాకపోవడం, బోరు, బావుల ద్వారా వరుస తడులతో రైతులు సాగునీరు అందిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు చర్యలు చేపట్టి దేవాదుల వరద కాలువ ద్వారా చెరువులు కుంటలు నింపాలి. పంటలకు సాగునీరు అందించి ఆదుకోవాలి. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రైతులను కూడగట్టి ఆందోళన చేస్తాం.

సాగునీరు అందించాలి : గుగులోతు చిన్న, రైతు



రైతులు సాగుచేసిన పంట పొలాలను కాపాడేందుకు దేవాదుల వరద కాలువ ద్వారా సాగునీరు అందించాలి. బోరు బావుల ద్వారా సరిపడా సాగునీరు రాకపోవడం, దేవాదుల కాలువలో నీరు లేకపోవడం ఆందోళన కలిగిస్తుంది. ఆరు ఎకరాల పొలం ఎండిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటివరకు సుమారు 70,000 రూపాయల వరకు పెట్టుబడులు పెట్టినం. చేతికందే సమయంలో పొలాలు ఎండిపోవడం బాధ కలిగిస్తుంది. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలి.

స్టేషన్‌ఘన్పూర్ రిజర్వాయర్‌లో నీటి నిలువ లెవెల్ తగ్గింది : రఘుపతి, ఏఈ నీటిపారుదల శాఖ

గత రెండు నెలలుగా రైతులకు సరిపడా సాగునీరు అందించాం. ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి స్టేషన్‌ఘన్పూర్ రిజర్వాయర్‌కు ఒక పంపుసెట్టు ద్వారా సాగునీరు అందుతుంది. స్టేషన్‌ఘన్పూర్ రిజర్వాయర్‌లో నీటి నిలువ లెవెల్ పూర్తిగా తగ్గింది. గేట్లన్నీ తెరిచే ఉంచాం. ఒక మోటారు ద్వారా వచ్చే సాగునీరు ఎప్పటికప్పుడు కాలువ ద్వారా వెళ్ళిపోతుంది. రెండవ పంపు సెట్టు ఆన్ చేస్తే తప్ప సాగునీరు అందించడం సాధ్యం కాదు. రిజర్వాయర్లో లెవెల్ పెరిగే వరకు రైతులు ఓపిక పడితే పంటలకు సాగునీరు అందుతుంది.

ఆరుతడి పంటలపై దృష్టి పెట్టాలి : ఎం.అశోక్, భూగర్భ జల శాఖ జిల్లా అధికారి, జనగామ

భూమిలో భూగర్భ జలాలు పెరిగేందుకు రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలి. పొలాలను సాగు చేయడంతో భూగర్భ జలాలు లోతులో పడిపోతున్నాయి. ప్రస్తుతం 25 నుండి 30 ఫీట్ల లోతుకు భూగర్భ జలాలు పడిపోయాయి. 24 గంటల విద్యుత్ సరఫరాతో పొలాలకు సాగునీరు అందించేందుకు బోరు మోటర్లు నడవడంతో భూగర్భ జలాలు అడుగంటడానికి కారణం అవుతున్నాయి. కెనాల్ ద్వారా ఎంతోకొంత భూగర్భ జలాలు పెరుగుతున్నప్పటికీ, చెరువులు, కుంటల్లో నీటిమట్టాలు తగ్గడం భూగర్భ జిల్లాలు అడుగంటడానికి కారణం అవుతున్నాయి. ఆరుతడి పంటల ద్వారా భూమిలో నీరు ఇంకుతుందని, దీంతో భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంది. నీటిని వృథా చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

ఒకటి రెండు రోజుల్లో సాగునీరు అందిస్తాం : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



రైతుల పంటలను కాపాడేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నాం. పాలకుర్తి, దేవరుప్పుల మండలాల రైతులకు సాగునీరు అందించి పంటలను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరడంతో స్పందించిన మంత్రి నీటిపారుదల శాఖ ఉన్నత స్థాయి అధికారులను పాలకుర్తి, దేవరుప్పుల మండలాల రైతుల పంట పొలాలను కాపాడేందుకు సాగునీరు వెంటనే అందించాలని ఆదేశించారని తెలిపారు. ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి రెండు పంపుసెట్ల ద్వారా స్టేషన్‌ఘన్పూర్ రిజర్వాయర్‌కు సాగునీరు అందించేందుకు మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారని, ఒకటి రెండు రోజుల్లో దేవాదుల కాలువకు పాలకుర్తి, దేవరుప్పుల మండలాల రైతులకు సాగునీరు అందించి రైతుల పంటలను కాపాడుతాం. రైతుల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రైతులెవరు ఆందోళన చెందవద్దని కోరారు.

సావిత్రిబాయి పూలే ఆశయాలు కొనసాగించాలి









నవతెలంగాణ-మహబూబాబాద్

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆశాలు కొనసాగించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రమ్మూర్తి కోరారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి చేపూరి గణేష్ అధ్యక్షతన నిర్వహించగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి మాట్లాడారు. తను జీవితాన్ని త్యాగం చేసి ప్రజలు ముఖ్యంగా మహిళల అభ్యున్నతి కోసం కృషి చేశారు. ఆ చదువుల తల్లిని ఆదర్శంగా తీసుకుని నేటి తల్లులు అందరూ ఇంగ్లీష్ భాష నేర్చుకొని తమ జీవితాలను, తమ పిల్లల జీవితాలను తీర్చిదిద్దుకోవలసిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో చేపూరి గణేష్, కృష్ణ, రాములు, సురేష్, గోపి లాల్, రామకృష్ణ, శంకర్ పాల్గొన్నారు.

పోరాటాల ద్వారానే సావిత్రిబాయి పూలే ఆశయాలు సాధ్యమని భగత్ సింగ్ స్టడీ సర్కిల్ ప్రధాన కార్యదర్శి తండ సదానందం ఉన్నారు.ఆదివారం పిఓడబ్ల్యు మహబూబాబాద్ పట్టణ కమిటీ భగత్ సింగ్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సభ బట్టు అంజయ్య భవన్లో పిఓడబ్ల్యు పట్టణ అధ్యక్షురాలు మంద పద్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ స్టడీ సర్కిల్ ప్రధాన కార్యదర్శి తండా సదానందం నాయకులు జి.శ్రీనివాస్, పిఓడబ్ల్యూ జిల్లా కోశాధికారి సామ రజిత మాట్లాడుతూ దోపిడీ పీడన అణిచివేత అమలవుతున్న మధ్య యుగపుచీకటి రోజుల్లో అంతరాలులేని సమాజ సంక్షేమం కోసం సమ సమాజ స్థాపన కోసం జీవితాన్ని త్యాగం చేసిన ఆదర్శ విప్లవ మూర్తి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పట్టణ కార్యదర్శి టి.లక్ష్మయ్య,ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు పి.కోటేష్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు సామ పాపయ్య, పట్టణ కార్యదర్శి ఎండి కవిత మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకురాలు కళ్యాణి,అనిత సునీత, కందుకూరి కళ్యాణి, ఉమా, భూక్య పద్మ పాల్గొన్నారు.

పూలే ఆశయాలు నెరవేర్చాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత అన్నారు.తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంఘజిల్లాకార్యాలయం ఎదుట పూలే విగ్రహాన్ని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత ఆవిష్కరించారు.అనంతరంజిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో కవిత మాట్లాడుతూ ఈ దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సామాజిక విప్లవకారిణి పూలే అందరికీ ఆదర్శమన్నారు. టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కొండల్‌రెడ్డి మాట్లాడుతూ పూలే దంపతులు చేసిన కృషి, త్యాగం అజరామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి, సీపీఐ (ఎంఎల్) ఎన్‌డీ జిల్లా నాయకులు జడ సత్యనారాయణ,సీపీఐ (ఎంఎల్)ఎన్డీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ, టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు అజయ్ బాబు సీనియర్ నాయకులు పూర్ణచందర్, బాబురావు, నాగమణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి : స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1993-94లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని, విద్యార్థులు,31 సంవత్సరాల అనంతరం 78 మంది పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూచదువుకున్న పాఠశాలను మర్చిపోకుండా ఎక్కడెక్కడో ఉన్న విద్యార్థులందరి వివరాలు తెలుసుకొని అందర్నీ ఆహ్వానించి కలుసు కోవడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ పాఠశాలలో చదువుకోవడం వల్లనే మేము ఎంతో ఉన్నత స్థానాలలో ఉండి ఆర్థికంగా,రాజకీయంగా, సామాజికంగా, ఉన్నతస్థితిలో ఉన్నామని, తాము చదువుకున్న పాఠశాలకు గుర్తింపుగా పూలే వర్ధంతి సందర్భంగా పాఠశాల ఆవరణంలో చదువుల తల్లి సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులను అందించేందుకు సహాయపడతామని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కొమ్ము రాజేందర్‌కు హామీ ఇచ్చామని వారు తెలిపారు. అనంతరం గురువులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, కన్న సాంబయ్య, రెహమాన్, నారాయణ, సత్తయ్య, శ్రీరాములు, విజయలక్ష్మి, రవీందర్, చారి, పిఈటి కొమ్ము రాజేందర్‌లను శాలువాలతో సన్మా నించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు నిర్వాహకులకు విద్యార్థి బృందం అభి నందనలు తెలిపారు.

గార్ల : మనువాదంపై తిరుగుబాటు చేస్తూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా, సామాజిక విప్లవ మూర్తిగా పూలే నిలిచారనీ పిడిఎస్‌యు మండల కార్యదర్శి యం.మహేష్ కుమార్ అన్నారు. సావిత్రి బాయిపూలే వర్ధంతిని మండలంలోని మద్దివంచ గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జీవితకాలంలో విద్య ఉద్యమంలో 18 సంవత్సరాల కాలంలో 52 పాఠశాల ప్రారంభించారని, ఈ క్రమంలో ఆనాటి సమాజంలో ఉన్న కట్టుబాట్లు సాంప్రదాయాల ముసుగులో ఉన్న ఆధిపత్య వర్గ దాడులను ధిక్కరించి నిలిచిన గొప్ప విప్లవ సంఘ సంస్కర్తగా సావిత్రిబాయి పూలే అని అన్నారు. స్త్రీ, పురుష సమానత్వం దిశగా కులం, మతాలకు అతీతంగా విద్య అభ్యసించడం సహజమైన హక్కు అని అందుకే అందరూ చదవాలి అందరూ సమానంగా జీవించాలని పరితపించారని సావిత్రి బాయి పూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆకాష్, చింటూ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల్లో విద్యా వ్యాప్తి కోసం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త పూలే అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. ఆదివారం పూలే వర్ధంతి వేడుకల సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు పునరంకితం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. పూలేకు ఘన నివాళి అర్పించారు. తొర్రూరు తహసీల్దార్ కార్యాలయం కూడలిలో ఏర్పాటు చేసిన విగ్రహానికి మండల విద్యాశాఖ, ఉపాధ్యాయ సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తొర్రూర్ మండల ఎంఎన్ఓ ఏం.బుచ్చయ్య మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలలు ప్రారంభించి, దళితుల, స్త్రీల విద్యా వ్యాప్తికి కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వివిధ సంఘాల బాద్యులు జి.విప్లవ్‌రెడ్డి, కొలుపుల శ్రీనివాస్,బిక్షపతి, చంద్రమౌళి, దర్గయ్య సురేందర్, అరుణ్ కుమార్, రమేష్, ముత్తిలింగం, యాకుబ్, నరేందర్, నాగరాజు, ఉపేందర్‌రెడ్డి,రాజ సుకన్య, జ్యోతి, మాధవి,యాకుబి,మల్లేశం, విమల పాల్గొన్నారు.



అవినీతిపరులను కాంగ్రెస్‌లోకి రానివ్వద్దు ..!

- నిరసన తెలిపిన వీరారం గ్రామస్తులు

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వీరారం గ్రామంలో బీఆర్ఎస్ పాలనలో అవినీతి అక్రమాలకు పాల్పడిన వారు అధికార కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ప్రయత్నిస్తున్నారని అధిష్టానం వారిని కాంగ్రెస్‌లోకి తీసుకోవద్దని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం వీరారం గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. గత పది సంవత్సరాల నుండి కాంగ్రెస్ కార్యకర్తలమైన మేము మీకోసం పార్టీ గెలుపు కోసం జెండాలెత్తినం, పార్టీ కోసం కష్టపడ్డాము మమ్మల్ని కాదనకుండా వీరారం గ్రామపంచాయతీలోని బీఆర్ఎస్ పాలనలో అవినీతిపరులైన నాయకులను రెడ్యానాయక్ అనుచరులను కాంగ్రెస్‌లోకి చేర్చుకోకుండా ఉండడానికి మేము 100 మంది సభ్యుల సమక్షంలో కమిటీ వేసుకొని వాళ్లను పార్టీలోకి తీసుకోకుండా మీ దృష్టికి తీసుకోరావడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు బీఆర్ఎస్ నాయుకులు ఏపార్టీ అధికారంలో ఉంటే.. ఆ పార్టీలోకి వలస పోయే అలవాటు ఆనాయకులకు ఉందని దీనిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. మీరు మా నిర్ణయాన్ని కాదనకుండా, మన కార్యకర్తలపైన పార్టీ పైన అభిమానం ఉంటే వాళ్ళను పార్టీలో రానీయకుండా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో వీరారం గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, హరిసింగ్ నాయక్, బుర్ర నవీన్, జెట్టి రాములు, రాంచంద్రు నాయక్, యాదగిరి, సైదులు,భూక్యా రాజు, కేలోత్ వెంకన్న, భూక్యా మంగీలాల్, అజ్మీరా సూర్య, కొమరయ్య, బల్లెం మహేష్, నాగేష్, నరేష్, రమేష్, శంకర్, పీరయ్య, గోపి, ఉప్పాలి పాల్గొన్నారు.

ఆగస్తేశ్వర గుట్టకు రోడ్డు ఏర్పాటు చేయాలి

- బీఎస్పీ డోర్నకల్ అసెంబ్లీ మహిళ కన్వీనర్ జినక సువార్త

నవతెలంగాణ-మరిపెడ

ఆగస్తేశ్వర స్వామి గుట్టకు తారు రోడ్డు ఏర్పాటు చేయాలని దేవదాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం విడాలని బీఎస్పీ మహిళ కన్వీనర్ జినక సువార్త అన్నారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ అసెంబ్లీ మరిపెడ మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో మహాశివరాత్రి జాతరలో బీఎస్పీ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగాజినక సువార్త మాట్లాడుతూ మూడు రోజులు జరిగే ఈ జాతరకు మూడు, నాలుగు జిల్లాలల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకుంటారని తెలిపారు. 365 జాతీయ రహదారికి కిలోమీటన్నర దూరం మాత్రమే ఉన్న గుట్ట జాతర గత పాలకులు గాని, ప్రస్తుత పాలకులు గాని శాశ్వత రోడ్డు నిర్మించుటలో పూర్తిగా విఫలం చెందారని, ప్రభుత్వ అధికారులు కూడ వివక్ష చూపిస్తూ కనీసం భక్తుల కోసం సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు స్పందించి జాతీయ రహదారి నుండి గుట్టమీదికి శాశ్వతంగా రోడ్డు నిర్మించి, భక్తులకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ మరిపెడ మండలాధ్యక్షులు జినక కృష్ణమూర్తి, కొండ్రు పరశురాములు,గ్రామాధ్యక్షులు జినక ప్రకాష్, పోలేపంగు ఎల్లయ్య, జినక వీరయ్య, అమూల్య, లక్ష్మి, అనిత, ఎల్లమ్మ మనీత, నాగలక్ష్మి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ప్రతి ఒక్కరూ పాజిటివ్ దృక్పథంతో మెలగాలని, అది జీవితంలో ఉన్నత స్థానానికి తీసుకువెళుతుందని నాటి ప్రధానోపాధ్యాయుడు స్వరాజ్ బాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జెడ్పీ హైస్కూల్ 2002-03 టెన్త్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి పూర్వ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు స్వరాజ్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పాజిటివ్ దృక్పథంతో మెలగాలని, అది జీవితంలో ఉన్నత స్థానానికి తీసుకువెళుతుందన్నారు. అనంతరం పూర్వ హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, నమ్మాళ్ వార్, రాజవీరు, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, దుర్గాప్రసాద్, అజీజ్ ఖాన్, మురళీకృష్ణ, సాయిలు, కళ్యాణి, బండారు మధు, రిటైర్డ్ అటెండర్ మదార్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు నద్దునూరి అశోక్ స్టాలిన్, మిట్టగడుపుల మహేందర్, చిట్ల సంపత్, లింగాల నేతాజీ, ముదిగిరి సాంబయ్య, భూక్య బాలు, గొట్టం లవన్, బోడ బాలరాజు, భూక్య వాల్య, జయ, ముల్క జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



నవతెలంగాణ-పెద్దవంగర

కాంగ్రెస్ యూత్ మండల ఉపాధ్యక్షుడు కార్యదర్శి కొండ్రాతి శ్రీనాథ్ సోదరి వివాహ వేడుకలు ఆదివారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్‌లో ఘనంగా జరిగాయి. వివాహ వేడుకలకు కాంగ్రెస్ మండల నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లాసంయుక్త కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, మండల ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్, ప్రధాన కార్యదర్శి పొడిసెట్టి సైదులు గౌడ్, ఓరుగంటి సతీష్, బీసీ మండలాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ఎస్టీ మండలాధ్యక్షుడు సీతారాం నాయక్, సీనియర్ నాయకులు పన్నీరు వేణు, మండల యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్, యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, కొడకండ్ల మండల యూత్ అధ్యక్షుడు దుదిమెట్ల యాకన్న,ముత్తినేని సోమన్న మరాఠి వెంకటనర్సు, వల్లపు మహేష్, సుధగాని రాంబాబు, సాయికృష్ణ, రాకేష్, కన్నె సంతోష్, నాగరాజు ఎరుకల సాయి తదితరులు పాల్గొన్నారు.



తొర్రూరు పట్టణాభివృద్ధికి కృషి చేస్తా

- కాంగ్రెస్ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రూరు మున్సిపాలిటీ 16వవార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు మూల శ్రీనివాస్, బీసీసెల్ అధ్యక్షులు మూల నాగయ్యలు ఆ పార్టీకి రాజీనామా చేసి వార్డుకౌన్సిలర్ బిజ్జాల మాధవి అనిల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కొత్తగా పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని,పార్టీలకు అతీతంగా తొర్రురు పట్టణాన్ని అభివృద్ధి చేస్తాం అనితెలిపారు.పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు, నాయకులను పార్టీ మర్చిపోదని గుర్తు చేశారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పెద్దగాని సోమయ్య, బిజ్జాల అనిల్, బసనబోయిన వినోద్, ముద్దసాని సురేష్, ముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : నాగన్న

నవతెలంగాణ-మహబూబాబాద్



సోడా యూనియన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న అన్నారు. ఆదివారం సోడా యూనియన్ సమావేశం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో యూనియన్ అధ్యక్షులు వరిపెల్లి శ్రీనివాసు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కుమ్మరికుంట్ల నాగన్న మాట్లాడారు. సోడా కార్మికులు అనేక సంవత్సరాలుగా అడ్డలు లేక రోడ్లపై అమ్ముకోవడం జరుగుతోంది.వారికి అడ్డల ఏర్పాటు చేయాలని, లేబర్ కార్డు ఇవ్వాలని, 50 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికుడికి పింఛన్, ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్‌పాషా, ముత్తయ్య, మహమ్మద్, మైవెళ్లి శ్రీను, శోభ, నారా యణ,వీరస్వామి,ఉపేందర్, కాసిం,వేణు,వెంకన్న,సురేష్,రమేష్ పాల్గొన్నారు.

శేష జీవితాన్ని అనందంగా గడపాలి : ఎస్పీ

నవతెలంగాణ-మహబూబాబాద్



పదవీ విరమణ పొందిన హోంగార్డులు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా యూనిట్ నందు విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖలో తన సర్వీస్‌ను పూర్తి చేసుకుని పదవీ విరమణ పొందిన హోంగార్డ్ ఆఫీసర్ ఏ.సంజీవను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తమ ఆరోగ్యాలపట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. పదవీ విరమణ పొందిన సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ ముందుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ హెూంగార్డ్స్ భాస్కర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యసాధనకు కృషి చేయాలి : ఏసీపీ

నవతెలంగాణ-తొర్రూరు



పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకొని దీక్షతో, పట్టుదలతో ముందుకు సాగాలని వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య అన్నారు. ఆదివారం స్థానిక వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నితిన్ భవన్‌లో 45 రోజుల పాటు జరిగే 10వ తరగతి పరీక్షల అధ్యయన శిబిరాన్ని ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడారు. మంచి ఆలోచనతో ప్రభుత్వ విద్యార్థుల కోసం 45రోజులు పాటు భోజనం, వసతి కల్పించి 19 సంవత్సరాల గా వేలాది మంది పిల్లలకు చదువుకు భరోసా కల్పిస్తున్న వందేమాతరం ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎస్సై జగదీష్ మాట్లాడుతూ ఈ శిక్షణశిబిరం సద్వినియోగం చేసుకుంటున్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వందేమాతరం ఫౌండర్ రవీంద్ర, కార్యదర్శ మాధవరెడ్డి, అతిథి హరీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం : సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర



గ్రామాలను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముద్దసాని సురేష్,సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని బొమ్మకల్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించి మాట్లాడారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి సహకారంతో మండలంలోని ప్రతి గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శంగా నిలుపుతామన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామంలో నీటి కొరత లేకుండా చూస్తామని చెప్పారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎంపీ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీసు హరికృష్ణ గౌడ్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు మోతిరామ్, మాజీ వార్డు సభ్యులు బద్రు నాయక్, వెంకటయ్య, పొడిశెట్టి రమేష్, బుద్దా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ



తొర్రూరు : డివిజన్ కేంద్రానికి చెందిన బొమ్మగాని ఆదిత్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆదివారం వారి కుటుంబాన్ని మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య,నాయకులు పెదగాని సోమయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో మునిసిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంచు సంతోష్, 9, 10 వార్డుల కాంగ్రెస్ ఇంచార్జి ముద్దసాని సురేష్, సీనియర్ నాయకుడు పెదగాని సోమయ్య, కుషాల్, వెంకటాచారి, బిజ్జాల అనిల్, దొంగరి శంకర్, రమేష్, తోట శ్రీకాంత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జల బండాగారానికి పొంచి ఉన్న ముప్పు..!

- బెంబేలెత్తుతున్న రైతాంగం
- పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు



నవతెలంగాణ-బయ్యారం

కాకతీయుల కాలం నాడు నిర్మించబడి వందల,వేల ఏండ్ల చరిత్ర కలిగిన బయ్యారం పెద్దచెరువుకు ప్రమాదం పొంచి ఉంది. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన బయ్యారం, గార్ల మండలల్లోని వేలాది పంట పోలాలకు నీరందించే బయ్యారం పెద్ద చెరువు మీడియం ఇరిగేషన్‌గా ప్రభుత్వం గుర్తించినా ఆలనా...పాలనా... లేక పోవడంతో ప్రతి ఏటా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువు నిండుతూ భారీ స్థాయిలో నీటి మట్టం చేరడంతో బయ్యారం చెరువుకు ఉన్న ప్రధాన అలుగులకు బుంగలు పడి నీరు ప్రవహిస్తున్న అలుగుపై ఉన్న కాంక్రీట్ పూర్తిగా నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి అలుగు తెగిపోయే పరిస్థితికి చేరుకుంది. బయ్యారం పెద్ద చెరువు పూర్తి స్థాయి నీటి మట్టం 16 అడుగులకు అలుగు పడుతుండగా ప్రస్తుతం 15 అడుగుల నీటి మట్టంలో కాకతీయులు నిర్మించిన పాత అలుగు భారీ స్థాయిలో బుంగపడటం వల్ల కొత్త అలుగుకి నీరు ప్రవహించి అక్కడి నుంచి లీకుల ద్వారా ఏర్ర కాలువ ద్వారా గార్ల పెద్ద చెరువుకు నీరు భారిగా చేరుకుంటుంది. అలుగు చూట్టు ఉన్న సైజు రాయితో నిర్మించిన గోడలు పూర్తి స్థాయిలో నేలమట్టమై దర్శనమిస్తున్నాయి. ఈ రెండు అలుగులు లీకేజ్ కావడంతో ఏజేన్సిలో కురిసే భారీ వర్షాలకు నీటి మట్టం పెరగడంతో బుంగలు మరింత పెరిగి అలుగుకు గండి పడే పరిస్థితి ఏర్పడుతుందని ప్రతి ఏటా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలుగు క్రింది భాగంలో మొత్తం గుంటల మయం కావడంతో నీరు గుంటలను చీల్చుకుంటూ నీరు ప్రవహించడం వల్ల చెరువులో ఉన్న నీటి ప్రవాహం నెమ్మదిగా పోవడంతో అలుగుపై భారం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతిఏటా బయ్యారం,గార్ల రైతాంగం ఈ పెద్ద చెరువు నీరు పై ఆధారపడి తమ పంటలను సాగు చేస్తున్నారు. బయ్యారం మండల రైతాంగానికి జీవనాధారమైన పెద్ద చెరువు అలుగు ప్రమాదవశాత్తు తెగిపోతే బయ్యారం, గార్ల మండలంలోని వేలాది ఏకరాలు భీడు భూములుగా మారే అవకాశం లేకపోలేదు.బయ్యారం పెద్ద చెరువు అలుగుల పై సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు నిమ్మకు నీరేత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రతి ఏటా అలుగు విషయం, అభివృద్ధి పనులు చేపట్టాలని, కాల్వల మరమ్మత్తులు చేపట్టాలని విన్నవించుకున్నప్పటికి ఏ మాత్రం పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. మిషన్ కాకతీయ పనులపై ఖర్చుపెట్టి కోట్ల రూపాయలను బయ్యారం పెద్ద చెరువు అభివృద్ధి, కాల్వల మరమ్మత్తులకు ఉపయోగిస్తే రైతులకు ఎంతో మేలు కలిగేదని రైతులు పేర్కొన్నారు. అలుగు నుంచి ప్రవహించే నీరు వేళ్లకుండా అధికారులు చర్య తీసుకోవాలని, కాకతీయులు నిర్మించిన బయ్యారం పెద్ద చెరువు అలుగులను మరమ్మత్తులు చేయాలని, పంట కాలువలను యుద్ధ ప్రాతిపధికన మరమ్మత్తులు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

శిథిలావస్థకు చేరుకున్న తూములు...

జిల్లాకే తలమానీకకంగావున్న బయ్యారం పెద్ద చెరువు బయ్యారం, గార్ల రెండు మండలాలకు సాగు,త్రాగునీరు అందిస్తూ ఈ ప్రాంత ప్రజానీకానీకి ధాన్యాగారంగా విరిజిల్లుతున్నది. చెరువు కాల్వలు అస్థవ్యస్థంగా వుండి, డ్రాఫ్‌లు కూలిపోయి, కాల్వలలో చెత్త పేరుకోని ఇబ్బందికరంగా మారింది. ప్రతి సంవత్సరం ఖరీఫ్ సీజన్ ప్రారంభమయ్యి కాల్వలలో నీరు ప్రవహించేటప్పుడు కాల్వల తాత్కాలిక మరమ్మత్తులకు లక్షల రూపాయాల నిధులు మంజూరు చేయడం, ఆ కాంట్రాక్ట్‌ను అధికార పార్టీ నాయకులు కైవసం చేసుకోని, నీరు ప్రవహించే కాల్వల్లోనే తూ... తూ.... మంత్రగా కనీసం కాల్వలోని గడ్డికూడా తొలగించకుండా పనులు చేపట్టి, లక్షల రూపాయలను దండుకుంట్టున్నారు. వేసవి కాలంలోనే కాల్వల మరమ్మత్తులు చేపట్టాలని ఎన్ని సార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్నా ఏ మాత్రం కూడా పట్టించుకోకుండా నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత సంవత్సరంతో పాటు ప్రతి ఏటా ఖరీఫ్ సీజన్‌లో పంట చేతికందే సమయంలో చివరి ఆయకట్టు రైతులకు నీరు అందక పంటలు ఏండిపోయి తీవ్ర నష్టాన్ని మిగిలిస్తుంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తక్షణమే కాల్వల మరమ్మత్తులు చేయాలనీ రైతులు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా పెద్ద చెరువు తూములు కూడా శిథిలావస్థకు చేరుకొని, తూముల షటర్లు కూడా పూర్తిగా తుప్పు పట్టి చిల్లులు పడ్డాయి. పెద్ద చెరువులో నీరు తుమూలకు చేరుకోగానే తూముల చిల్లుల ద్వారా లీకులు ఏర్పడ్డ చోట నుంచి భారీగా నీరు బయటకు నిత్యం ప్రవహిస్తూ, రైతులకు నీటి ఎద్దడి ఏర్పడటానికి ప్రధాన కారణం అవుతుంది. తూములు శిథిలావస్థకు చేరుకొని షటర్లకు చిల్లులు పడి నీరు వృథా అవుతున్న సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పెద్ద చెరువులు అలుగులు, తూముల అభివృద్ధి చేపట్టాలని మండల రైతాంగం వేడుకుంటున్నారు.

ఆయకట్టు తూములు అభివృద్ధికి నోచుకోవడం లేదు : నంబూరి మధు (రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు)



బయ్యారం పెద్ద చెరువు అలుగు, తూములు నేటికి ఏ లాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదు. కాకతీయులు నిర్మించిన బయ్యారం పెద్ద చెరువు నేటి వరకు రైతాంగానికి ఎంతో అండగా ఉంటూ ఖరీఫ్, రబీ పంట సాగుకు ఎంతో ఉపయోగపడుతుంది. కానీ పెద్ద చెరువు మాత్రం నేటి వరకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు నోచుకోలేదు. అలుగు ఆయకట్టు, తూములు పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని చాలా నీరు వృథా అవుతున్న అధికారులు, పాలకులు ఏ మాత్రం కూడా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పెద్ద చెరువు అలుగు ఆయకట్టు, తూముల అభివృద్ధి చేపట్టాలి.

పనులు నాసిరకం... నిధులు నీళ్ల పాలు...

- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-ఇనుగుర్తి

గ్రామాలను అందంగా తీర్చిదిద్దడానికి రూపాయలు లక్షల్లో నిధులు వెచ్చించి ప్రభుత్వం పనులు చేపడుతోంది. కానీ కొంతమంది అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్లు నాసిరకంగా పనులు చేపడుతున్నారు. దీంతోనిర్మించిన కొన్ని రోజులకే రోడ్లు బీటలు పడుతున్నాయి. ఇటీవల మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలంలోని పలు గ్రామాల్లో పోస్తున్న రోడ్లు పగుళ్లతో దర్శనమిస్తున్నాయి. దీంతో గ్రామ ప్రజలు అసంతృప్తిగా ఇబ్బందులు పడుతున్నారు. వీటిని కప్పిపుచ్చుకోవడానికి కాంట్రాక్టర్లు తూతూ మంత్రంగా మరమ్మతులు చేపడుతున్నారు. మండలంలోని కోమటిపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా రోడ్లు వేస్తున్నారు. ప్రధాన రహదారులతో పాటుగా గ్రామ వీధుల్లో సైతం బీటీ, సీసీ రోడ్లు నిర్మించారు. కానీ పోసిన ఐదు రోజులు గడుస్తున్న నాణ్యత లోపం వల్ల రోడ్ల స్థితిగతులు బయట పడుతున్నాయి. గ్రామంలో 40 లక్షల నిధులను కేటాయించగా నిధులు నీళ్ల పాలు అయ్యాయని చెప్పకనే.. చెప్పొచ్చు. కిందిస్థాయి ప్రజా ప్రతినిధులు కమిషన్లకు కక్కుర్తి పడడంతో రోడ్లలో నాసిరకం బట్ట బయలైందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని కంఠమహేశ్వర స్వామి దేవాలయంకు వెళ్లే దారిలో సరియైన ఎత్తులు నిర్మించకుండా రోడ్డు నాన్యత లోపం వల్ల పగుళ్లు ఏర్పడ్డాయి.

రోడ్డు పోస్తున్నప్పుడే చెప్పాను : వోర శ్రీను, కోమటిపల్లి గ్రామస్తులు



రాక.. రాకా... మా బజారుకు రోడ్డు వస్తుంది. దానిని సరైన కంకర,సిమెంట్‌తో పోయమని చెప్పాను. మాకు తెలుసు ఎలా పోయాలో..? అధికారులు చెప్పిన విధంగానే పోస్తాము..? అని కాంట్రాక్టర్లు అన్నారు. తీర మూడు రోజులకే రోడ్డు మొత్తం పగుళ్లతో కనబడుతుంది. ఇలా రోడ్డు వేస్తే ప్రతి ఏడాదికి ఒకటి వేసుకోవాలా..? అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు రోడ్లను పరిశీలించిన తరువాతనే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పాలేరు వాగును అమ్ముకుంటున్న ఇసుక దళారులు..!

- రాంపురంలో భారీగా ఇసుక ర్యాంపులు



నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురం గ్రామంలో పాలేరు వాగును రెండు భాగాలుగా చేసి కొంత మంది దళారీలు ఇసుకను అమ్ముకుంటున్న వైనం నెలకొంది. రాంపురం గ్రామ శివారు ముకుందాపురం, మామిళ్ల మడవ మధ్యలో పాలేరు వాగులో ఇసుక ర్యాపులు ఏర్పాటు చేసుకొని ఈ ఇసుక వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. పాత ప్రభుత్వం పోయి కొత్త ప్రభుత్వం రావడంతో ఈ వ్యాపారానికి రెక్కలు వచ్చినట్లు ఉందని ఇదే అదనుగా భావించిన కొంతమంది మధ్యవర్తులు వ్యవహరిస్తూ ఇసుకను వ్యాపారంగా మార్చుతున్నారని గ్రామస్తుల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక ట్రాక్టర్‌కు పదివేలు రూపాయలు తీసుకుంటూ ప్రభుత్వానికి నయా పైసా చెల్లించకుండా జీరో దందాను కొనసాగిస్తు లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. ఎవరైనా అడిగితే సీసీ రోడ్ల కోసం మని, ప్రభుత్వ నిర్మాణ పనులకు తరలిస్తున్నట్లు బుకాయిస్తూ మభ్యపెడుతున్నారని ఆ గ్రామ యువకులు పేర్కొంటున్నారు. రోజురోజుకు ఎండలు తీవ్రత పెరగడంతో మరోపక్క భూగర్భ జలాలు అడుగంటిపోయి నీటి కొరత ఏర్పడుతున్న సందర్భంలో ఇసుక తవ్వకాలు జరిపి అక్రమంగా సొమ్మును కూడ పెట్టుకుంటున్నారు. అయితే ఈ పాలేరు వాగును ఇరువైపులా ఉన్న రైతులు రెండు భాగాలుగా చేసి పాలేరు వాగులో గెట్లు పెట్టుకొని సహజసిద్ధంగా వచ్చిన సంపదను తమ వాటాలుగా అమ్ముకుంటున్నారని గ్రామస్తులు బాహటంగానే ఆరోపణ చేస్తున్నారు. ఇంత జరుగుతున్న మైనింగ్, రెవెన్యూ, పోలీసులు, ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని కనీసం అటువైపు కన్నెత్తి చూడటం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి, అక్రమ ఇసుక వ్యాపారాన్ని అరికట్టాలని, భూగర్భ జలాలను అడుగంటి పోకుండా కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

సీపీఎస్ విధానానం రద్దు చేయాలి : హరినాయక్


నవతెలంగాణ-మహబూబాబాద్



సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి.హరినాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్ మహబూబాబాద్‌లో టిఎస్ యూటీఎఫ్ మండల సబ్ కమిటీ సమావేశం మండలాధ్యక్షులు జి.సంజీవ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బి.హరినాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారంగా సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. పార్లమెంట్ ఎలక్షన్ కోడ్ వెలువడకముందే ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు బకాయిలకు సంబంధించిన ఉత్తర్వులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మధ్యలో ఆగిపోయిన ట్రాన్స్ఫర్స్, ప్రమోషన్స్ షెడ్యూలను తక్షణమే విడుదల చేయాలని, ఏంఈఓ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి కే.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎం.కుమార్, కోశాధికారి ఎస్. నాగేశ్వరరావు, కార్యదర్శులు జె.ప్రసాద్, జె.వీరస్వామి, మైసయ్య, భరత్ కుమార్ పాల్గొన్నారు.

సంకెపల్లి కీర్తనారెడ్డికి ఊమెన్ ఐకాన్ అవార్డ్

నవతెలంగాణ-మహబూబాబాద్



మానుకోట పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, అమ్మ దీవెన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రచయిత్రి సంకెపల్లి కీర్తనా రెడ్డికి ఫిలంత్రోపిక్ సొసైటీ ఆఫ్ ఇండియా వారు జాతీయ స్థాయి ఊమెన్ ఐకాన్ అవార్డ్‌ను అంద చేశారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఫిలంత్రోఫిక్ సోసైటీ అధ్యక్షుడు డాక్టర్ అద్దంకిరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ సురభి వాణి దేవి ముఖ్య అతిథిగా హాజరై కీర్తనా రెడ్డికి అవార్డ్‌ను అందచేశారు. సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవలో చేసిన కృషికి గుర్తింపుగా అవార్డ్‌ను అందచేశారు. ఈ సందర్భంగా శుభోదయం సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ ప్రతినిధులు, కవులు, పీజీ రచయితలు కీర్తనా రెడ్డికి అభినందనలు తెలిపారు.

21 శాతం ఫిట్‌మెంట్ హర్షనీయం : డీఎం

నవతెలంగాణ-తొర్రూరు



దీర్ఘకాలంగా ఆర్టీసీ ఉద్యోగులు ఎదురుచూస్తున్న పిఆర్సి సమస్యను ప్రభుత్వం పరిష్కరించడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామ చంద్రయ్య, ఆర్టీసీ డిపో మేనేజర్ బి.విశ్వనాథ్ అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు పిఆర్సి 21 శాతం ఫిట్మెంట్ ఇవ్వడాన్ని హర్షిస్తూ ఆదివారం డిపోలో కాంగ్రెస్ తొర్రూరు మండలాధ్యక్షుడు సుంచు సంతోష్ అధ్యక్షతన సిబ్బందితో కలిసి కేక్‌కట్‌చేసి మిఠాయి పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ రాయపర్తి, పెద్దవంగర మండలాధ్యక్షులు ముదసాని సురేష్, ఈదులకుంట రవీందర్ రెడ్డి, డిప్యూటీ సూపర్‌డెంట్ జి.శ్రీనివాస్, ఎంసి సోమానాయక్, ఏఎమ్ఎఫ్ సమ్మద్, డిపో నాయకులు తల్లారి రవీందర్, యాకూబ్ రెడ్డి,పి. రవీందర్, ఉపేందర్, యాకన్న, వెంకన్న, రాజు, నాగన్న, నాగేశ్వరరావు, శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కుమారస్వామి, దొంగరి శంకర్, బిజ్జాల అనిల్, నల్లపు రాజు, వెంకన్న యాదవ్, ముదసాని సురేష్, మహేందర్, హరికృష్ణ, సోమిరెడ్డి, ఎం.నర్సయ్య, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కొడకండ్ల : మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద ఆదివారం రాత్రి పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సురేష్ నాయక ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి, యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల సమయంలోనే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్నెస్ ప్రకటించినందుకు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమ నర్సయ్య యూత్ అధ్యక్షుడు రాజేష్ నాయక్, పట్టణ అధ్యక్షుడు రవీందర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తునికాకు టెండర్స్ వెంటనే పూర్తి చేయాలి

నవతెలంగాణ-గూడూరు



ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ, గిరిజన దళిత ఇతర పేదలకు యాసంగి పంటలా ఆదాయాన్ని సమకూర్చు తునికాకు టెండర్ ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలని సీపిఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. ఆదివారం మండలంలోని బ్రాహ్మణపెల్లి గ్రామంలో బోడిగ వెంకటయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ కోర్ ఏరియా పేరు మహబూబాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలలో తునికాకు టెండర్లు రద్దు చేసే ఆలోచనలు విరమించుకోవాలన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఆదాయంతో పాటు ప్రభుత్వానికి రాయల్టీ అటవీ శాఖకు అదనపు ఆదాయాన్ని సమకూర్చిపెట్టే తునికాకు సేకరణలు నిర్లక్ష్యం చేయొద్దన్నారు. వన్య ప్రాణులపై ఉన్న బాధ్యత మనుషులపై లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఆకు సేకరించి కంప్యూటర్లో ఎంటర్ చేసే కాడ గతంలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని అటవీశాఖ అధికారులు ఇందుకు బాధ్యులను ఒకరిద్దరిని సస్పెండ్ మాత్రమే చేశారని, అవినీతికి పాల్పడ బాధ్యులైన అటవీ శాఖ అధికారుల నుంచి సొమ్మును రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు వేలిముద్ర రెండుసార్లు వెయ్యాలనటం సరికాదన్నారు. ఏజెన్సీ, గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సదుపాయం లేకపోతే ఆ కూలీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు నెలల నుండి 22,000 మంది ఉపాధి కూలీలకు చేసిన పనికి వేతనాలు అందలేదని వారికి వెంటనే విడుదల చేయాలని రవి డిమాండ్ చేశారు. సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా)మహబూబాబాద్ డివిజన్ కమిటీ సభ్యులు ఈరెల్లి మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కొమరుమల్లు, వెంకట రామ నరసయ్య, బుచ్చి రాములు, వెంకటయ్య, కుమార్, రాజు, స్వామి, ప్రశాంత్, సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

బలరాం నాయక్ ఎంపిక పట్ల హర్షం

నవతెలంగాణ-బయ్యారం



కాంగ్రెస్ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్‌కు టికెట్ ఇవ్వడంపై ఆదివారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేసినందుకు మండల పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ములుకూరి వీరారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు తగిరి నిర్మలా రెడ్డి, తగిర సత్తిరెడ్డి, చల్ల గుండ్ల గోపయ్య, సొసైటీ డైరెక్టర్ జూలకంటి సీతారాం రెడ్డి, నద్దునూరి లింగయ్య, తొట్టి అశోక్, మాజీ సర్పంచ్లు కారం బాస్కర్, బోడ రమేష్,నాయకులు రమేష్,వెంకన్న,స్వామి,నాగరాజు, రవి, శ్రీనివాస్, సతీష్, యాదగిరి, రాజు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర్ రెడ్డి తన పదవులకు రాజీనామా చేయాలి



కొడకండ్ల : మండల కేంద్రానికి చెందిన ఉమ్మడి వరంగల్ డీసీసీబీ వైస్ చైర్మన్ కొడకండ్ల ఎఫ్ఎస్సిఎస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వరరెడ్డి తన పదవులకు రాజీనామా చేయాలని ఈజీఎస్ డైరెక్టర్ అందే య్యాకయ్య అన్నారు. ఆదివారం టిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు సిందే రామోజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర్ రెడ్డి అంటే మండలానికి తెలవదని అటువంటివారిని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు టిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను సమన్వయ పరిచి ఆయనకు ఒక హెూదా కల్పిస్తే పార్టీని వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్‌లో చేరడం సిగ్గుచేటన్నారు. వెంటనే తాము అనుభవిస్తున్న పదవులకు టిఆర్ఎస్ సభ్యత్వానికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కోపరేటివ్ బ్యాంకు ముందు టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రాము, టిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ మధు, దీకొండ వెంకటేశ్వరరావు, వెంకట్ నారాయణ, గాంధీ నాయక్, షెన్ను తదితరులు పాల్గొన్నారు.

'గ్రీన్ వుడ్'లో ఘనంగా వీడ్కోలు వేడుకలు

పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో 10వతరగతి వీడ్కోలు సమావేశం ఆదివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులుగా జెడ్పిటీసి గుడాల అరుణ, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, మహాదేవపూర్ ఎస్ఐ కె ప్రసాద్ హాజరయ్యారు. అనంతరం పాఠశాల వ్యవస్థాపకులు చిర్ల శ్రీనివాస రెడ్డి, ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్, ముఖ్య అతిథులు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో పదవ తరగతి ముఖ్యమైనదని, విద్యార్థులు పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని బీరెల్లి, రంగాపూర్ గ్రామాల్లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ- శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ సీతక్క చొరవతో మంజూరైన రూ.20 లక్షలతో సీసీ రోడ్లను మాజీ సర్పంచులు ఇర్ప అశ్విని సూర్య నారాయణ, బెజ్జూరి శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో బీరెల్లి విలేజ్ కమిటీ అధ్యక్షులు కోటేశ్వరరావు, వీరాపూర్ ఉపసర్పంచ్ జవ్వాజి మోహన్ రావు, వంగరి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

గొర్రె రాలె....అప్పు పెరిగే...?

నవతెలంగాణ-మల్హర్‌రావు

గొల్ల, కురుమలను ఆర్థికంగా ఆదుకునేందుకు గత ప్రభుత్వం రాయితీపై గొర్రెల పంపిణీకి శ్రీకారం చుట్టింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గొర్రెల పథకంపై నీలినీడలు కమ్ముకున్నాయి. మండలంలో వందలాదిమంది గొర్రెలపై ఆధారపడి బతుకుతున్నారు. అయితే ప్రభుత్వం చేపట్టిన రాయితీ గొర్రెల పథకం ద్వారా మండలంలో 551 లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోగా 59మంది యునిట్లు పొందేందుకు గొల్ల, కురుములు అప్పట్లో అప్పు చేసి మరి డీడీలు తీశారు .ప్రస్తుతం పథకం మనుగడ ప్రశ్నార్థకం కావడంతో డీడీలు వాపస్ ఇవ్వాలని వేడుకొంటున్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2017 ఏప్రిల్ 4న 75శాతం రాయితీపై రెండు విడతలుగా గొర్రెల పంపిణీ చేయాలని నిర్ణయించింది. గ్రామపంచాయతీల్లో మండల పశు వైద్యాధికారి, ఎంపీడీఓ, తహసీల్దార్ సభ్యుల బృందం డ్రా పద్ధతిన లబ్ధిదారులను ఎంపిక చేశారు. తొలి విడతలో మండలంలో 521 యూనిట్ల గొర్రెలు పంపిణీ చేశారు. తరువాత కరోనా ప్రభావం, ఇతర కారణాలతో ఈ పథకం ముందుకు సాగ లేదు. ఆతరువాత రెండో విడత కోసం లబ్ధిదారుల నుంచి ప్రభుత్వం డీడీలు తీసుకుంది. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కొందరికి రాయితీ గొర్రెలు పంపిణీ చేసింది. తొలి విడతలో మాదిరిగా అందరికి గొర్రెలు ఇస్తారని ఆశపడిన లబ్ధిదారులు ఆశపడి మరి డీడీలు చెల్లించారు. అయితే అప్పులకు వడ్డీ పెరుగుతూ వస్తుంది తప్ప రాయితీ గొర్రెలు రాలేదు. దీంతో డీడీలు చెల్లించిన లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. తాము కట్టిన డీడీలు వాపస్ ఇవ్వాలని మండలానికి చెందిన 59 మంది కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. ఇదే విషయంపై మండల పశువైద్యాధికారి జగపతిరావును వివరణ కోరగా ప్రభుత్వం నుంచి ఎలాంటి మార్గదర్శకాలు రాలేదని చెప్పడం గమనార్హం.

మండలంలో మొత్తం 9 గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాలు ఉన్నాయి. ఇందులో మొదటి విడతలో 521 మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకొన్నారు. ఒక్కో యూనిట్ ఖరీదు రూ.1.25 లక్షల కాగా, లబ్ధిదారులు తమ వాటా రూ.31.250 చెల్లించారు. మిగతా సొమ్ము ప్రభుత్వం రాయితీ ఇచ్చింది. ఒక్కో యూనిట్ కు 20 గొర్రెలు ఒక పోటెల్ ని అందించింది. రెండో విడతలో మొత్తం 551 మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారు. ఒక్కో యూనిట్ ఖరీదు రూ.43.750 చొప్పున 59 మంది డీడీలు తీయగా నేటికి ఒక్క యూనిట్ గొర్రెలు కూడా మంజూరు కాకపోగా డీడీలు తీసిన లబ్ధిదారులకు గొర్రె రాలేదు కానీ అప్పులు మాత్రం పెరిగాయని వాపోతున్నారు.

వడ్డీ రెట్టింపు అయింది



బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అప్పు తెచ్చి.రూ.44 వెలు డిడి తీసిన.వడ్డీ రెట్టింపు అయింది.ఇప్పటి వరకు గొర్రెలు ఇవ్వలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం గొర్రెలు లేదా, డబ్బులు వడ్డీతో వాపస్ ఇవ్వాలి.

- దొంగల చిన సమ్మయ్య అన్ సాన్ పల్లి

ఉపాధి చూపించాలి



బీఆర్ఎస్ మాట తప్పిందని కాంగ్రెస్ కు ఓటేసినం.రేవంత్ రెడ్డి అందరికి అన్ని చేస్తున్నారు.గత ప్రభుత్వం కంటే రెట్టింపు చేస్తామన్నరు.కానీ గొర్రెల స్కీంపై స్పష్టత ఇవ్వలేదు.

- అక్కల బాపుయాదవ్, గొల్లకుర్మ సంఘం


ప్రభుత్వ ఆదేశాల మేరకు..



మండలంలో మలివిడత గొర్రెల పంపిణికి ప్రభుత్వ ఆదేశాల మేరకే చర్యలు చేపడుతాం.మండలంలో రెండో విడత గొర్రెల పంపిణీ కోసం 551 మంది దరఖాస్తులు చేసుకోగా 59 మంది బ్యాంకుల్లో డీడీలు చెల్లించారు.రెండో విడుతపై ప్రభుత్వ మార్గదర్శకాలు రాలేదు.

- జగపతిరావు, మండల పశు వైద్యాధికారి

- రెండో విడత లబ్ధిదారుల నిరీక్షణ ?
- వడ్డీ పెరుగుతోంది..
- డీడీలు వాపస్ ఇవ్వాలి
- లబ్ధిదారుల వేడుకోలు



సమస్యల పరిష్కారానికి కృషి

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పస్రా గ్రామంలో భద్రాచలం వెళుతున్న క్రమంలో గ్రామంలో పీఏసీఎస్ చైర్మన్ పన్నాల శ్రీనివాసరెడ్డి అతిథి గృహంలో ఆయన లంచ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి స్థానిక కాంగ్రెస్ నాయకులు తీసుకొచ్చారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక సీఐ శంకర్ పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు. ఆదివారం కావడంతో మేడారం వెళ్లి ప్రయాణికులకు మంత్రి రాకపోకలతో ఆపివేయడంతో కొంత అంతరాయం కలిగినట్లు స్థానికులు తెలిపారు.

రైతును రాజు చేయడమే ధ్యేయం

- మంత్రి డాక్టర్ దనసరి సీతక్క



నవతెలంగాణ - ములుగు

రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి డాక్టర్ దనసరి సీతక్క అన్నారు. ములుగు మండలం లోని కొడిశల కుంట, గర్తురు తండా, రామచంద్రపూర్, ముద్దునూరు తండా, శ్రీ నగర్, దేవనగర్, మల్లం పెల్లి గ్రామాలకు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంట పొలాలకు సాగు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ గత 10 ఏండ్ల పాలనలో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టి లక్ష కోట్ల రూపాయలు దోచుకొని మన ప్రాంతానికి చుక్క నీరు ఇవ్వకుండా రైతాంగానికి అన్యాయం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 3 నెలల వ్యవధిలోనే రైతుల బాధలను చూసి సాగు నీరు అందించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీ గోపాల యాదవ్ సంఘం అధ్యక్షుడిగా యాసం రవికుమార్

- జిల్లా కేంద్రంలో యాదవ సంఘం ఏర్పాటు



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో శ్రీ గోపాల యాదవ్ సంఘం అధ్యక్షులుగా యాసం రవికుమార్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆదివారం గట్టమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేయబడిన యాదవ కుల సమావేశంలో శ్రీ గోపాల కృష్ణ యాదవ సంఘం ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా యాసం రవికుమార్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సల్పాల శ్రీనివాస్ యాదవ్, కోశాధికారిగా కొనుపుల సంపత్ యాదవ్‌ను, ఉపాధ్యక్షులుగా గాదం కుమార్, నూనేటి శ్యామ్, సహాయ కార్యదర్శిగా యాసం రాజ్ కుమార్, గౌరవ సభ్యులుగా బైకాని మోహన్, జక్కుల రాజు, జెగ్గాని రఘువీర్, బైకాని మధు, బొల్ల రవి, కావటి భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ... సంఘ బలోపేతానికి, సభ్యుల హక్కుల పరి రక్షణకు, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తనకు బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సభ్యులు యాసం విక్రమ్ రాజ్, వినయ్ రాజ్, హరీష్, తోకల ఐలయ్య, రఘు, రాజు, బిక్షపతి, శంకరయ్య శ్రీహరి, ఆదిత్య, శశిధర్, సంతోష్, జష్వంత్, సురేష్, దేవేందర్, రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా సారంగపాణి, బుచ్చిరెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా మోడెం సారంగపాణి, సామ బుచ్చిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలో మండల విలేకర్ల సమావేశం సీనియర్ పాత్రికేయులు ఆకుల, నెక్కంటి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా మోడెం సారంగపాణి, సామ బుచ్చిరెడ్డితోపాటు ఉపాధ్యక్షులుగా వినయ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా నరా రఘువీర్, తుక్కాని ఎల్లారెడ్డి, సతీష్, అనిల్ కుమార్, జె రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు



నవతెలంగాణ-భూపాలపల్లి

సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో సావిత్రిబాయి పూలే 127 వ వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభకు లక్ష్మి అధ్యక్షత వహించగా సాయిలు హాజరై మాట్లాడారు. సావిత్రిబాయి పూలే భారతదేశం మొదటి పంతులమ్మగా బడుగు బలహీన వర్గాల మహిళలను చేరదీసి విద్యను బోధించినట్లు చెప్పారు. అగ్రవర్గాల నుంచి దాడులను ఎదుర్కొని విద్యను బోధించిందని అన్నారు. 1848 లో ఓ పాఠశాలనే ఏర్పాటు చేశారని తెలిపారు. 1877 మధ్య మహారాష్ట్రలో 50 విద్యాసంస్థలు ఏర్పాటు చేశారని, రైతులు కార్మికుల కోసం రాత్రులు పాఠశాలలు ప్రారంభించారన్నారు. సావిత్రిబాయి పూలే భర్త స్ఫూర్తితో సామాజిక ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించారని వివరించారు. దేశమంతా నేడు అమలవుతున్న మధ్యాహ్నం భోజనం పథకాన్ని అప్పట్లోనే అమలు చేసి చూపించారన్నారు. భర్త చితికి భార్య నిప్పు పెట్టిన మొట్టమొదటి మహిళా సావిత్రిబాయి పూలే తర్వాత సత్యశోక్షమాజ్ బాధ్యతలను నిర్వహించిందన్నారు. 1897 లో ప్లేగు వ్యాధి పూణేను ఆవరించినపుడు వారి ఆకలి తీర్చడానికి జోల పట్టుకొని డబ్బు సేకరించి ఆహార వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆమె జీవితం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకం. అన్నారు. నాయకులు వెలిశెట్టి రాజయ్య వంగాల లక్ష్మి, ఉషారాణి, రజిని, స్వాతి, స్రవంతి, రమేషు, గడప శేఖర్, కే రవి కుమారు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



మల్హర్‌రావు : సావిత్రి బాబు పూలే 127వ వర్ధంతి వేడుకలు మండలంలోని కొయ్యూర్ గ్రామంలో ఆదివారం జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి,ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్‌చార్జి విజయగిరి సమ్మయ్య నాయి మాట్లాడుతూ సమాజ దర్శనీకురాలు మహిళ హక్కుల కోసం పోరాడిన సావిత్రి పూలే సేవలు ఎనలేనివన్నారు.మండల కోఆప్షన్ అయూబ్ ఖాన్,తాజుద్దీన్. అడ్డూరి తిరుపతి, గడ్డం పోచయ్య, సమ్మయ్య, సంపత్, ముత్తయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో

గణపురం : గణపురం మండల చెల్పూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షుడు పేరుక సునీల్ ఆధ్వర్యంలో ఆదివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలేసి నివాళులు అర్పించారు. అల్లూరి సంపత్, అల్లు రాజశేఖర్, ఈర్ల రాజు, అల్లూరి విష్ణు ములుగురి రాజు, పొన్నాల రమేష్, మనోజ్ కుమార్, వీరెల్లి సుదర్శన్ పేరుకు సురేష్, తదితరులు పాల్గొన్నారు.



మహిళలు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

- మంత్రి దనసరి అనసూయ(సీతక్క)

నవతెలంగాణ - ములుగు





మహిళలు ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణి రుద్రమ, సమ్మక్క - సారలమ్మను ఆదర్శంగా తీసుకొని మహిళలు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని సాధన స్కూల్ గ్రౌండ్‌లో సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్ తస్లీమా మహ్మద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తస్లీమా మాట్లాడారు. మహిళల అభ్యున్నతి, చట్టాలపై అవగాహన, మహిళల సాధికారిత, స్వయం సహాయక రంగాలపై అవగాహన కల్పించడం కోసం కొంతమంది అమెరికా ఎన్నారైల సహకారంతో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథి మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళలు ఇలానే జీవించాలనే ఫార్ములా ఏమి లేదని, తన కోసం తన కుటుంబం కోసం ఆడవాళ్ళు తీసుకునే నిర్ణయాలను గౌరవిం చాలని, మహిళకు తన శక్తి సామర్థ్యాలెంటో మహి ళలకు తెలుసునని అన్నారు. సమ భావనతోనే మహి ళా సాధికారిత సాధ్యం అవుతుందని అన్నారు. మాలవత్ పూర్ణ మాట్లాడుతూ అనుక్షణం తాను ఒదుగుతూ, ఆప్యాయత అనురాగాలు పంచుతూ, కుటుంబ బాధ్యతల భారాన్ని మోస్తూ అందరికీ మహిళలు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో తులసి చంద్, ప్రీతి దయాల్, నీహారిక రెడ్డి, జ్యోతి, వసుదతో పాటు భారీగా మహిళలు పాల్గొన్నారు.

ముదిరాజుల అభివృద్ధికి పెద్దపీట : ఎమ్మెల్యే జీఎస్సార్





నవతెలంగాణ-భూపాలపల్లి

ముదిరాజ్‌ల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు(జీఎస్సార్) అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముదిరాజ్‌ల నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళన సమావేశం, మెపా రాష్ట్ర కార్యదర్శి రేగుల సహదేవ్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ముదిరాజ్‌ల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముదిరాజ్‌లకు అన్ని రంగాల్లో సముచిత స్థానం ఉంటుందని అన్నారు.బీసీ-డీ నుండి బీసీబిఏ కి మార్పు సీఎం దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. గత వర్షా కాలం తుఫానుల వల్ల జిల్లాలో 124 చెరువులు తెగి ముదిరాజ్‌లకు జీవనాధారం లేకుండా పోయిందని, వారి జీవనోపాధికై చెరువుల మరమ్మత్తుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నామని అన్నారు. ముదిరాజ్‌లకు మంత్రివర్గంలో రానున్న రోజుల్లో సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టించిస్తానని అన్నారు.

మహిళలు చట్టసభల్లో రాణించాలి

మహిళలు వంటింటికే పరిమితం కాకుండా రాజకీయాల్లోకి వచ్చి చట్టసభల్లో రాణించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ మహిళా విభాగం ఆధ్వ ర్యంలో వేడుకలు నిర్వహించారు. సమ్మక్క ,సారక్క, రాణి రుద్రమదేవి ,చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని, ముందుకు సాగాలని అన్నారు. నేడు మహిళలు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ పొందేస్తాయి వరకు వచ్చారని అన్నారు.

ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట మెఫా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తగట్టు శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి కోటం రమేష్ ,రేగుల మొగిలి, మత్య సహకార సంఘాల అధ్యక్షులు నేరేడ్ల సమ్మయ్య, పిట్టల రమేష్, చింతకాయల కిరణ్, గట్టయ్య, మత్స్య సహకార మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీలత సురేష్, సఖి కేంద్రం కౌన్సిలర్ గాయత్రి, స్థానిక కౌన్సిలర్లు చల్లా రేణుక, నాగవల్లి సరళ ,కొక్కుల స్వరూప, పిల్లల మర్రి శారద, కురిమిల్ల రజిత, చల్లూరి మమత, కాంగ్రెస్ స్టేట్ సెక్రెటరీ సుగుణ, డిస్ట్రిక్ ప్రెసిడెంట్ శ్రీదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల, తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

గణపురం : రైతుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గణప స ముద్రం చెరువు తూం షట్టర్ నిర్మాణ పనులు సీతారాంపురం గ్రామంలోని చిర్ర చెరువు కట్ట తెగిపోగా మరమ్మతు పనుల కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఘనపసముద్రం చెరువు తూం మరమ్మతుకు రూ.కోటి 40 లక్షలు మంజూరయ్యాయని అన్నారు. సీతారాంపురం కట్ట నిర్మాణం కోసం రూ.40 లక్షలు మంజూరయ్యాయని పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. జారీ చేశారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు వడ్లకొండ చేరాలు కుమారుడు గోపికృష్ణ, పార్టీ నాయకుడు మండ దుర్గయ్య మృతి చెందగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఎంపీపీ కావాటి రజిత రవీందర్, వైస్ ఎంపీపీ అశోక్, కో ఆప్షన్ చోటే మియా, ఐబీ డీఈ ప్రసాద్ గౌడ్, ఎంపీడీవో భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, నాయకు లు కట్కూరి శ్రీనివాస్, మార్నేని ఉపేందర్‌రావ్, నారాయణగౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి



రేగొండ : కాంగ్రెస్ ప్రభుత్వం లోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణరావు అన్నారు. ఆదివారం ఉమ్మడి మండలంలోని పలు గ్రామాల్లో రూ.5కోట్ల15 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. బాగిర్తిపేట ఎక్స్ రోడ్ వద్ద హనుమాన్ ఆలయానికి కాంపౌండ్ నిర్మాణానికి శంకుస్థాపన, కొత్తపల్లి బి గ్రామంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, గోరికొత్తపల్లి మండలం జగ్గయ్యపేట గ్రామంలో రూ.5లక్షలతో గ్రామపంచాయతీ ప్రహరీ, చిన్న కొడేపాక గ్రామంలో రూ.3 కోట్ల 60లక్షలతో పెద్ద చెరువు మరమ్మతు పనులు, మండలంలోని రూపురెడ్డిపల్లి గ్రామాలలో రూ.10 లక్షలతో రామాలయం ప్రహరీ, రూ.49 లక్షలతో దమ్మన్నపేట పెద్ద చెరువు మరమ్మతు పనులు, రేపాకపల్లి చెరువు మరమ్మతుకు రూ.50 లక్షలతో పనులకు శంకుస్థాపన చేశారు. మడతపల్లి పెద్ద చెరువు మరమ్మతు పనులకు రూ.కోటి50లక్షలు మంజూరు కాగా శంకుస్థాపన చేశారు. వర్షాకాలంలో విపత్తు సంభవించి నియోజకవర్గంలో 124 చెరువులు తెగిపోయి రైతులు ఇబ్బందులకు గురయ్యారన్నారు. గత పాలకులు ఎలాంటి నిధులు మంజూరు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకుపోయి మూడు పిల్లర్లు కుంగిపోవడం, భూగర్భ జలాలు అడుగంటడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి దాపు రించిందని అన్నారు. రైతులను ఆదుకునేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తున్నానని అన్నారు. ఎస్సారెస్పీ కాలువలు మరమ్మతులు చేపట్టి నీళ్లు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, కాంగ్రెస్ జిల్లా నాయకులు నాయిని సంపత్ రావు, పుల్లూరి బాబురావు, సూరం వీరేందర్, గుటోజు కిష్టయ్య, ఇప్పకాల నరసయ్య, మోడెమ్ ఉమేష్ గౌడ్, మేకల బిక్షపతి, పట్టేం శంకరయ్య, నడిపెల్లి శ్రీనివాసరావు, గంజి రజనీకాంత్, ఎంపీటీసీలు కేశిరెడ్డి ప్రతాప్ రెడ్డి, దుగ్యాల సునీత రాజేశ్వరరావు, మైస సుమలత బిక్షపతి, బోట్ల కవిత రవి సామ్రాట్, ఐలి శ్రీధర్ గౌడ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరు పట్ల హర్షం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని గిరిజన దేవాలయాల అభివృద్ధికి మంత్రి సీతక్క నిధులు కేటాయించడం పట్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని నిమ్మగూడెం పంచాయతీ పరిధి తిమ్మాపూర్ ముసలమ్మ దేవాలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గిరిజన సంస్కృతీ సాంప్రదాయాల పరి రక్షణలో భాగంగా దోమెడ గ్రామంలోని నాగులమ్మ జాతరకు రూ.5 లక్షలు, ముసలమ్మ ఆలయ నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయించినట్లు తెలిపాడు. వాగొడు గూడెం గ్రామంలోని సమ్మక్క సారలమ్మ దేవాలయ అభివృద్ధి పనులను ప్రత్యేకాభివద్ధి నిధుల ద్వారా ప్రారంభించినట్లు వెల్లడించాడు. ఈ ప్రాంత ప్రజల సంస్కృతి పరిరక్షణకు శ్రద్ధ చూపిన సీతక్కకు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, గ్రామ అధ్యక్షులు కోర్స వెంకటేశ్వర్లు, చప్పిడి వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు కొమరం కన్నయ్య, ఎండి ఆశ్రఫ్,సోయం అచ్చయ్య, బొగ్గుల కష్ణమూర్తి, గట్టిపల్లి బాలకష్ణ, సోయం నిలయ్య, బొగ్గుల వెంకటేశ్వర్లు, పూజారులు పాయం నర్సింగరావు,కొమరం అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా సుధాకర్

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ న్యూ కాకతీయ ఆటో యూనియన్ కమిటీ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆటో యూనియన్ అధ్యక్షులుగా మూడుసార్లు దొగ్గేలా సుధాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు పేరుక రాజకుమార్, కోశాధికారి జూ కంటి దేవేందర్ కమిటీ సభ్యులుగా సాయిరాం శంకర్, గుండారపు ఓదెలు, తాళ్లపల్లి శ్రీనివాస్, ఆరెపల్లి నరేష్ అల్లూరి రాకేష్, కొయ్యడ అరుణ్, జాలిగపు శీను, తదితరులు పాల్గొన్నారు.

'పాలకుల విధానాలతో గిరిజనులకు అన్యాయం'

నవతెలంగాణ-వెంకటాపురం

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో గిరిజనుల చట్టాలకు అన్యాయం జరుగుతుందని ఆదివాసీ నవనిర్మాణ సేన వర్కింగ్ ప్రసిడెంట్ వాసం నాగరాజు అన్నారు. ఆదివారం ఒంటి మామిడి గ్రామం లో మండల ప్రధాన కార్యదర్శి కుంజ మహేష్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఏఎన్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ విధానాల వల్ల దేశం లోనీ ఆదివాసీల జీవన విధానం అధమ స్థానానికి చేరుతుందన్నారు. ఈ నెల 11న భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గృహజ్యోతి పథకం ప్రారంభించే అవకాశం ఉందన్నారు. ఏజన్సీలో గిరిజానేతరులు గృహజ్యోతి పథకం ద్వారా ఇల్లు నిర్మించుకుంటే అడ్డు కుంటామని హెచ్చరించారు. ఐదో షెడ్యూల్డ్ ప్రాంతం స్వయం ప్రతిపత్తి కలిగి ఉందని, 29 ప్రభుత్వ శాఖల్లో ఆదివాసీలనే నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతురాజు, గోపి, గణేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా శివపార్వతుల బ్రహోత్సవం

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో కళ్యాణ మహోత్సవం పూర్తి కావడంతో ఆదివారం సాయంత్రం శివపార్వతుల బ్రహ్మోత్సవం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నేత్రపర్వంగా నిర్వహించారు. ఆలయం నుండి ప్రారంభమైన ఊరేగింపు పురవీధుల వెంట కోలాటాలతో కొనసాగింది. ఈ సందర్భంగా శివపార్వతులకు ౹నపజలు పూజలు నిర్వహించారు. సుమారు నాలుగు గంటల పాటు ఊరేగింపు మండల కేంద్రంలో కొనసాగింది.

మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ సాధనే లక్ష్యం

జిల్లా కన్వీనర్ పిట్టల మధుసూదన్ పటేల్

నవతెలంగాణ - ములుగు



మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ సాధనే తమ లక్ష్యమని, నేడు ములుగు జిల్లా కేంద్రంలో మధ్యాహ్నం 2 గంటలకు నల్లెళ్ళ కుమారస్వామి గృహంలో జిల్లా గౌవరవ అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు మున్నూరు కాపు సంఘం జిల్లా కన్వీనర్ పిట్టల మధుసూదన్ పటేల్ ప్రకనలో తెలిపారు. మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, ఎమ్డిఎఫ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల రవికుమార్ పటేల్, రాష్ట్ర యువత అధ్యక్షులు బండి సంజీవ్ పటేల్ హాజరవుతారని అన్నారు. ములుగు జిల్లా, మండల కమిటీ, జిల్లా కమిటీ మెంబర్స్, తదితరులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



'ఆదివాసీ చట్టాలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు'

నవతెలంగాణ-వాజేడు

ఆదివాసీ చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు విమర్శించారు. ఆదివారం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ప్రథమ మహాసభ వాజేడు మండలంలో కుర్సం ప్రవీణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలో పెండింగ్ తునికాకు బోనస్ నిధులు చెల్లించాలని, వేసవిలో ఆదివాసీ గ్రామాల్లో నీటి ఏద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ హక్కులను కాలరస్తున్నాయని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చడం కోసం ఏజెన్సీ లోని అటవీ సంపదను ప్రయివేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు కొత్త కొత్త చట్టాలను తీసుకొస్తూ, ఏజెన్సీ చట్టాలని కనుమరుగు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తూ గ్రామాల్లో చిచ్చుపెడుతూ ఆదివాసీ ఆచార సంప్రదాయాలను సైతం మరచి మనువాదాన్ని అంటగడుతున్నారని అన్నారు. సాగులో ఉన్న పోడు భూములకు పెట్టాలివ్వాలని, గుడిసెవాసులకు కనీస అవసరాలు తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి, కార్యదర్శి గొంది రాజేష్, జిల్లా కమిటీ సభ్యులు వంకా రాములు,దామోదర్, ప్రవీణ్, శాంతకుమారి, తోలేం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్హార్‌లో 90శాతం ఇంటిపన్ను వసూల్

- **ఇంకా గడువు 20 రోజులే...**

నవతెలంగాణ-మల్హర్‌రావు

పంచాయతీ కార్యదర్శులకు అదనపు పనిభారం ఉన్న వాటిని అధిగమించి వందశాతం ఇంటి పన్ను వసూలు చేయడమే ధ్యేయంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు ముందడుగు వేస్తున్నారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా 90.60 శాతం ఇంటి పన్ను వసూలు చేసినట్లు ఎంపీఓ విక్రమ్ కుమార్ తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31తో ముగియనుంది. ఇందుకు ఇంకా 20 రోజులు మాత్రమే గడువు ఉంది. ఈ కొన్ని రోజుల్లో అన్ని గ్రామాల్లో వందశాతం ఇంటి పన్ను వసూల్ చేసేందుకు కార్యదర్శులు సయాయత్తం అవుతున్నట్లు తెలుస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్ధారించిన ఆస్తి పన్ను గడువులోపుగా వందకు 100 శాతం వసూలు చేస్తామని ఎంపీఓ పేర్కొన్నారు. మండలంలో మొత్తం 15 గ్రామపంచాయతీల్లో ఇప్పటికే మల్లంపల్లి, దుబ్బపేట గ్రామాల్లో ఇంటి పన్ను 100 శాతం పూర్తికాగా అత్యధిక తక్కువ తాడిచెర్లలో 83.75 శాతం పూర్తి అయింది. మండల వ్యాప్తంగా మొత్తం రూ.22,85,167 లక్షలు చేయాల్సి ఉండగా ఇప్పటికి రూ.22,76,588 లక్షలు పూర్తియి 90.60 శాతం పూర్తిస్థాయిలో అయింది.

రామగుండం టు మణుగూరు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలి

- **ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్**

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



బొగ్గు, ప్రజా రవాణా నిమిత్తం రామగుండం టు మణుగూరు వయా భూపాలపల్లి రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ సింగరేణి యాజమాన్యాన్ని, ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐటీయూసీ పోరాట ఫలితంగానే భూపాలపల్లి ఏరియా ఆస్పత్రిలో రూ.3కోట్లతో సిటీ స్కాన్ మిషన్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అదే తరహాలో పూర్తిస్థాయిలో స్పెషలిస్ట్ వైద్యులు రేడియాలజిస్ట్, గైనకాలజిస్ట్, పీడియాట్రిషన్, ఆర్థోపెడిషియన్, కార్డియాలజిస్టులను నియమించాలని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా కార్మికుల సౌకర్యార్థం నిమ్స్ తరహా సింగరేణి కార్పొరేట్ ఆస్పత్రిని అన్ని హంగులతో హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని కోరారు. తాడిచర్ల ఓసీ బ్లాక్-2 బొగ్గు తవ్వకాలు సింగరేణికే అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరగా సానుకూల స్పందన లభించిందన్నారు. ఓపెన్ కాస్టలతో పాటు అండర్ గ్రౌండ్ గనుల తవ్వకాలు కూడా చేపట్టాలని తద్వారా సింగరేణి భవిష్యత్తును పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఏరియాలో ఉన్న సింగరేణి కమ్యూనిటీ హాల్స్‌లో ఏసీలను ఏర్పాటు చేయాలని, ఆ మేరకు వసూలు చేసే చార్జీలను పెంచుకోవచ్చని సూచించారు. ఈ సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి మోటపకుల రమేశ్, జి శ్రీనివాస్, పి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సీసీపీఎల్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం : నిర్వాహక అధ్యక్షుడు మహేందర్

నవతెలంగాణ-చిట్యాల



జయశంకర్ జిల్లా పరిధి చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించే చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్(సిసిపిఎల్) జిల్లా స్థాయి క్రికెట్ పోటీల రిజిస్ట్రేషన్లు ప్రారంభమైనట్లు సీసీపీఎల్ నిర్వాహక అధ్యక్షుడు చింతల మహేందర్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వాహక కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మా ట్లాడారు. ఏప్రిల్ మొదటి వారంలో సీసీపీఎల్ సీజన్ - 2 క్రికెట్ టోర్న మెంట్ మొదలవుతుందని, క్రికెట్ పై ఆసక్తి ఉన్న ప్రతి క్రీడాకారుడు టోర్నీలో ప్రవేశం కోసం రూ.100 రుసుం చెల్లించి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. నమోదైన క్రీడాకారులను 10 మంది ఫ్రాంచైజ్ రూపంలో కొనుగోలు చేసి టీమ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ 10 మంది ఫ్రాంచైజ్ ఓనర్లు రూ.4వేల చొప్పున యాజమాన్యానికి చెల్లించి ఓనర్ షిప్ సొంతం చేసుకుని అదనంగా క్రీడాకారులను వేలంలో కొను గోలు చేయాలన్నారు. ప్రతి ఫ్రాంచైజర్ 15 మంది క్రీడాకారులను కొ నుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. కొనుగోలులో టీం పరిమితి రూ.15 వేలకు మించరాదన్నారు. 15 మంది క్రీడాకారులతో కూడిన టీం కోఆర్డినేషన్ పూర్తి బాధ్యత ఫ్రాంచైజర్ దేనని అన్నారు. సిసిపిఎల్ టోర్నీలో రిజిస్ట్రేషన్ నమోదు చేసుకున్న క్రీడాకారుల్ని ఏదైనా ఫ్రాంచైజర్ కొనుగోలు చేయకపోతే యాజమాన్యానికి సంబంధం లేదన్నారు. నమోదు చేసుకున్న రిజిస్ట్రేషన్ రుసుం తిరిగి చెల్లించరని అన్నారు. మార్చి 21న టోర్నీ ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి, సీసీపీఎల్ అఫీషియల్ లోగో అధికారికంగా ప్రకటిస్తామన్నారు. ఆసక్తి ఉన్న జయ శంకర్ భూపాలపల్లి పరిధిలోని క్రీడాకారులు టోర్నీ రిజిస్ట్రేషన్ చేసు కోవాలని సూచించారు. క్రీడాకారులు యాజమాన్యానికి సహకరించి గత మాదిరిగానే టోర్నీని విజయవంతం చేయాలని కోరారు. పూర్తి వివరాలకు 91823 28152, 9666098924లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీపీఎల్ నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.